# జర్నలిస్టు కుటుంబాల పిల్లలకు ఫీజులో రాయితీ



## ఉత్తర్వులు జారీచేసిన డిఇఓ

నల్లగొండ అర్బన్, మేజర్‌న్యూస్ : నల్లగొండ జిల్లాలోని వివిధ ప్రైవేటు పాఠశాలలో విద్యను అభ్యసిస్తున్న జర్నలిస్టు కుటుంబాల పిల్లలకు ఫీజులో 50% రాయితీనిస్తూ జిల్లా విద్యాశాఖ అధికారి బొల్లారం బిక్షపతి ఉత్తర్వులు జారీ చేశారు. జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి ఆదేశాల మేరకు జిల్లా విద్యాశాఖ అధికారులు ప్రొసీడిం గులు. జారీ చేశారు. ఈ నేపథ్యంలో జిల్లా విద్యాశాఖ అధికారియాలయంలో టీఈయుడబ్ల్యూజే (ఐజేయు) నాయకులకు డిఇవో ప్రొసీడింగ్స్‌ను అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ ప్రభుత్వము, జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి ఆదేశాల మేరకు జర్నలిస్టుల కుటుంబాల పిల్లలకు ఫీజులో రాయితీ ఇవ్వడం కోసం నిర్ణయం తీసుకు న్నామన్నారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు ఆయా పాఠశాలల్లో విద్యార్థులకు ఫీజులో రాయితీ ఇవ్వాలని పాఠశాలల యాజమాన్యానికి సూచించారు. అనంతరం టీయుడబ్ల్యూజే జిల్లా అధ్యక్షుడు గార్లపాటి కృష్ణారెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం సానుకూలంగా స్పందించి ఫీజులో రాయితీ ఇచ్చినందుకు కృతజ్ఞతలు తెలి పారు. యూనియన్ విజ్ఞప్తి మేరకు కలెక్టర్‌తో పాటు డీఈఓ స్పందించి వారం రోజుల్లోనే ప్రొసీడింగ్ ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడు పులిమామిడి మహేందర్ రెడ్డి, చిన్న పత్రికల సంఘం జిల్లా అధ్యక్షుడు పిట్టల రామకృష్ణ, రాష్ట్ర జిల్లా నాయకులు అబ్బోజు మదనాచారి, పోట్టు ముత్తు అశోక్ తదితరులు పాల్గొన్నారు.


సూర్య
నేటి దినపత్రిక
www.suryaa.com
17వ వసంతంలోకి
నల్గొండ-యాదాద్రి-సూర్యాపేట
బుధవారం 26, జూన్ 2024 పేజీలు - 8


# సేంద్రీయ ఎరువులు, అందర పంటల లాభాల పట్ల రైతులకు అవగాహన కల్పించాలి

– కలెక్టర్ హనుమంత్ కే.జండగే


వివరాలు 8లో


# స్మార్ట్ పాయింట్‌లో కుళ్ళిన కోడిగుడ్ల విక్రయం




భూదాన్‌పోచంపల్లి, మేజర్‌న్యూస్ : భూదాన్‌పోచంపల్లి పురపాలక కేంద్రం లోని స్మార్ట్ పాయింట్‌లో కుళ్ళిన కోడిగుడ్ల విక్రయిస్తున్న వైనం మంగళవారం చోటుచేసుకుంది. పురపాలక కేంద్రానికి చెందిన కీర్తి సంజీవ స్మార్ట్ పాయింట్‌లో ఆదివారం సరుకులతో పాటు కోడిగుడ్ల ట్రైను కొనుగోలు చేయగా ఉదయం ఇంట్లో వాళ్ళు కోడిగుడ్లు ఉడకబెట్టి పొట్టు వలుస్తుండగా పూర్తిగా దుర్వాసనతో కూడి ఎరుపు రంగులో మారాయని, ఇదేందని మరో గుడ్డుని పలగొట్టి చూడడంతో అందులో ఎర్ర మిశ్రమం తప్ప సోనా అనేదే లేదని దీంతో కలత చెందిన సంజీవ ఇవి కోడిగుడ్ల లేదా నకిలీగుడ్ల అని కుళ్ళిన కోడిగుడ్లను తీసుకొచ్చి స్మార్ట్ పాయింట్ నిర్వాహకులను అడిగి చూడగా ఎలాంటి స్పందన లేకపోవడంతో ఫుడ్ సేఫ్టీ కంట్రోల్ అధికారులకు ఫిర్యాదు చేయనున్నట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తినే ఆహార పదార్థాలపై నాణ్యత చూపకుండా ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతూ కనీసం దానికి స్పందించకుండా నిర్వాహకులు చేస్తున్న నిర్లక్ష్యం పై తగిన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.

# ప్రభుత్వ ఆస్తుల ఆక్రమణ సహించేది లేదు

## జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి

## ఇసుక, ఒండ్రు మట్టి అక్రమ రవాణాను అరికట్టాలి




నల్గొండ జిల్లా బ్యూరో

జిల్లాలో అక్రమ రవాణా ఎట్టి పరిస్థితులలో జరగకూడదని జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి అధికారులను ఆదేశించారు. మంగళవారం ఆయన రెవిన్యూ, పోలీస్, ఇరిగేషన్, ఇతర సంబంధిత శాఖల అధికారులతో ఇసుక, ఒండ్రు మట్టి, మొరం అక్రమ రవాణా, అదే విధంగా ప్రభుత్వం తదితర అంశాలపై జిల్లా కలెక్టర్ కార్యాలయం నుండి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ అక్రమాలను అడ్డుకట్ట వేసేందుకు జిల్లా, డివిజన్, మండల స్థాయిలో బృందాలు ఏర్పాటు చేస్తామని, ఈ బృందాలు పకడ్బందీగా పనిచేయాలని ఆదేశించారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా ఇసుక అందాల్సి ఉందని, మండల, గ్రామ స్థాయి బృందాలు బాగా పనిచేస్తే ఈ అక్రమాలను అరికట్టవచ్చన్నారు. జిల్లాలో చెరువుల నుండి అక్రమంగా ఒండ్రు మట్టిని తరలిస్తున్నట్లు తమ దృష్టికి వచ్చిందని ఈ అక్రమ ఒండ్రుమట్టి రవాణాను సైతం తక్షణమే నిలిపివేయాలని ఆదేశించారు. జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ మాట్లాడుతూ ఇసుక, ఒండ్రు మట్టి అనేవి అభివృద్ధికి చాలా ముఖ్యమైనవని, వీటిని అక్రమ రవాణా చేస్తే అభివృద్ధి ఆగిపోతుందని, ప్రభుత్వ నిబంధనల ప్రకారం అనుమతి పొందిన వారు మాత్రమే వీటిని తీసుకోవాల్సి ఉంటుందని, కాదని ఎవరైనా అక్రమంగా వీటిని తరలించినట్లయితే కఠిన చర్యలు తీసుకోవడంతోపాటు కేసు నమోదు చేసి కోర్టుకి పంపిచడం జరుగుతుందని హెచ్చరించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌కు నల్గొండ జిల్లా కేంద్రం నుండి స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ టి. పూర్ణచంద్ర, రెవిన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, ఆర్డీవోలు, తహసిల్దార్లు, తదితరులు హాజరయ్యారు.

# నగదు రెట్టింపు చేస్తామని మోసం చేస్తున్న ముఠా అరెస్ట్

## జిల్లా ఎస్పీ శరత్‌చంద్ర పవార్






నల్గొండ జిల్లా బ్యూరో

నల్గొండ జిల్లా చందనపల్లి గ్రామానికి చెందిన ఆర్ఎంపి డాక్టర్ శ్రీరామాజు రామాచారి వద్ద నుండి 33 లక్షల రూపాయల నగదును రెట్టింపు చేస్తాం అని చెప్పి మోసం చేసి అసలు నగదుతో పారిపోగా జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఆదేశాల మేరకు నల్గొండ డిఎస్పీ కొలను శివరాం రెడ్డి పర్యవేక్షణలో నల్గొండ 2 టౌన్ సర్కిల్ సిఐ బి. డానియల్ కుమార్ ఆధ్వర్యంలో నల్గొండ రూరల్ పోలీస్ స్టేషన్ ఎస్సై జె. శివకుమార్, కానిస్టేబుల్ తిరుమలేష్, కానిస్టేబుల్ జానికి రాములు నేరానికి పాల్పడిన ముగ్గిరిలో ఇద్దరిని అరె స్టె చేసి వారి వద్ద నుండి 24 లక్షల రూపాయలను స్వాధినం చేసుకున్నారు. మూడవ వ్యక్తి పరారీలో ఉన్నాడు. నేరస్తుల వివరాలు ఇలా ఉన్నాయి. షేక్ శిరాజ్ తండ్రి బద్రుద్దీన్, వృత్తి బట్టల వ్యాపారం, రెండవ నేరస్తుడు రాం నరేష్ యాదవ్ తండ్రి పద్దు యాదవ్ వృత్తి తాపిమేస్త్రి,


మిగతా 2లో


# పెండింగ్‌లో ఉన్న భూసేకరణ పనులను వెంటనే ప్రారంభించాలి

## జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి



నల్గొండ జిల్లా బ్యూరో

ప్రాజెక్టులు, వివిధ ప్రభుత్వ పథకాలకు సంబంధించి పెండింగ్‌లో ఉన్న భూసేకరణ పనులను వెంటనే ప్రారంభించాలని జిల్లా కలెక్టర్ సి. నారాయణరెడ్డి రెవిన్యూ, ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. మంగళవారం ఆయన జిల్లా కలెక్టర్ కార్యాలయం లోని సమావేశ మందిరంలో భూసేకరణ, పునరావాస కేంద్రాలపై రెవిన్యూ, ఇరిగేషన్, ఇతర సంబంధిత శాఖల అధికారులతో సమీక్షించారు. ప్రత్యేకించి నీటి పారుదల ప్రాజెక్టులకు సంబంధించి భూసేకరణ ఎక్కడా పెండింగ్‌లో ఉండకుండా చూసుకోవాలని, ప్రభుత్వ ప్రాధాన్యత ప్రకారం వాటిని పూర్తి చేయాలన్నారు. ఎన్నికల కోడ్ కారణంగా ఆగిపోయిన పనులన్నింటిని తక్షణమే మొదలుపెట్టి పూర్తి చేయాల్సిన బాధ్యత అధికారులపై ఉందని, ముఖ్యంగా ఆర్డీవోలది ముఖ్యపాత్ర అన్నారు. ఇసుక, ఒండ్రు మట్టి అక్రమ రవాణా వంటివి ఆపాలిస్న బాధ్యత రెవిన్యూ అధికారులతో పాటు, ఇరిగేషన్ అధికారులపై సైతం ఉందని అన్నారు. ప్రత్యేకించి చెరువులను కాపాడుకునే బాధ్యత ఇరిగేషన్ శాఖపై ఉందని, ఇందుకు రెవిన్యూ పోలీస్ సహకారం తీసుకోవాలని సూచించారు. అంతకుముందు రెవిన్యూ అదనపు కలె క్టర్ జె.శ్రీనివాస్ జిల్లాలో చేపట్టిన ప్రాజెక్టులు, పనులవారీగా భూసేకరణ, ఆర్ అండ్ అర్ పనులపై సమీక్షించారు. ఈ సమావేశానికి నల్గొండ ఆర్డీవో రవి, దేవరకొండ ఆర్డీవో శ్రీరాములు, మిర్యాలగూడ ఆర్డీవో శ్రీనివాసరావు, చండూరు ఆర్డీవో సుబ్రహ్మణ్యం, స్పెషల్ కలెక్టర్ నటరాజ్, స్పెషల్ డిప్యూటి శ్రీదేవి, తహసిల్దారులు, ఇరిగేషన్ ఇంజనీరింగ్ అధికారులు తదితరులు హాజరయ్యారు.

సూర్య



# ఏమర్జెన్సీ దినం విజయవంతం

**బీజేపీ నాయకులు**




నల్గొండ టౌన్, మేజర్‌న్యూస్ : స్వాతంత్ర భారత దేశంలో ఎమర్జెన్సీ ఒక చీకటి యుగం. బిజెపి జిల్లా కార్యాలయంలో ఎమర్జెన్సీ వ్యతిరేక దినం (బ్లాక్ డే) నిర్వహించిన బిజెపి నాయకులు. స్వతంత్ర భారత దేశ చరిత్రలో ఎమర్జెన్సీ ఒక చీకటి యుగం ఎమర్జెన్సీ వ్యతిరేక దినోత్సవం సందర్భంగా మేధావులతో, ఎమర్జెన్సీకు వ్యతిరేకంగా పోరాడిన మహనీయులతో బిజెపి జిల్లా కార్యాలయంలో సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర నాయకులు ఓ శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ 1977 మార్చి 21వరకు ఇందిరాగాంధీ రాజకీయ ప్రత్యర్థులను జైలుపాలు చేసి ప్రతికలను సెన్సార్ చేశారన్నారు. వాస్తవాలను చెప్పేందుకు ప్రయత్నించిన పత్రికలపై తీవ్ర నిర్బంధం విధించారని, ప్రశ్నించే మేధావులు, పాత్రికేయుల గొంతునొక్కారని, ఎన్నో సంస్థలను రద్దు చేశారని విమర్శించారు ఇందిరా గాంధీ నియంతృత్వ విధానాలకు వ్యతిరేకంగా అజ్ఞాత ఉద్యమాన్ని నిర్వహించరు ఆర్ఎస్ ఎస్ కార్యకర్తలు ప్రభుత్వ అవకతవక విధానాలకు వ్యతిరేకంగా ప్రజలలో చైతన్యం తీసుకువచ్చారు. అనేక వేలమందిని నిర్బంధించినప్పటికీ దేశవ్యాప్తంగా అజ్ఞాత ఉద్యమం కొనసాగింది. ఈ ఉద్యమానికి నేతృత్వం వహించి, సమన్వయంతో విజయవంతమైన పోరాటం కొనసాగించిన ఘనత ఒక్క ఆర్ ఎస్ ఎస్ (రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్)కె దక్కుతుందనీ తెలియజేశారు. ఎమర్జెన్సీ వ్యతిరేకంగా పని చేసి బైరగోని రాజయ్య మాట్లాడుతూ ఎమర్జెన్సీ కాలంలో నల్లగొండ నుండి రామోజీ షణ్ముఖ పవన్ కుమార్ ఓరుగంట రాములు పనితీరు వర్ణించలేని తీరు ముఖ్యంగా రామోజు షణ్ముఖ ఒక ప్రణాళిక బద్ధంగా తన సొంత తెలివితోటి కరపత్రాలు సృష్టించి ఎలాంటి భయభ్రాంతులకు గురి కాకుండ ఎమర్జెన్సీ గురించి ప్రజలకు కరపత్రాలు అందించి వారికి తెలిసేలా ప్రచారం చేశారు. ఆ పెద్ద మనుషులు మన సమక్షంలో లేకపోవడం చాలా బాధాకరమైన విషయం ఈ కార్యక్రమంలో జాతీయ కిసాన్ మోర్చా కార్యవర్గ సభ్యులు గోలి మధుసూదన్ రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వీరెల్లి చంద్రశేఖర్, పార్లమెంట్ కన్వీనర్ బండారు ప్రసాద్, జిల్లా ప్రధాన కార్యదర్శి చెనమోని రాములు, పోతపాక లింగస్వామి, పార్లమెంట్ కోకన్వీనర్ పిల్లి రామరాజు, ఆఫీస్ కార్యదర్శి పాశం శ్రీనివాస్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు దర్శనం వేణు కుమార్, సోమ నరసింహ, మిర్యాల వెంకన్న, మీడియా కన్వీనర్ గడ్డం మహేష్, పట్టణ అధ్యక్షులు కంకణాల నాగిరెడ్డి, యువ మోర్చా అధ్యక్షులు ఉంగూరి రాఖీ, ఓబీసీ మోర్చా అధ్యక్షులు పిట్టల శ్రీను, ఓబీసీ మోర్చా ప్రధాన కార్యదర్శి తీరందాసు కనకయ్య ఏరుకొండ హరి మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు రావిరాల కాశమ్మ నల్లగొండ బోగరి అనిల్, కనగల్ మండల అధ్యక్షుడు పులకర భిక్షం, ఎమర్జెన్సీలో పాల్గొన్న మహనీయులు మిరియాల సత్యనారాయణ వెలిశాల ప్రభాకర్ బైరవని రాజయ్య పాల్వాయి భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# నగదు రెట్టింపు చేస్తామని మోసం చేస్తున్న ముఠా అరెస్ట్

(మొదటిపేజీ తరువాయి)

మూడవ వ్యక్తి షేక్ అఫ్తాబ్ గా పోలీసులు గుర్తించారు. వీరి వద్ద నుండి 24 లక్షల నగదు, 3 సెల్ ఫోన్లు, నోట్లను తయారు చేయుటకు ఉపయోగించిన రంగు కలర్ సీసీలు, ఇతర సామాగ్రిని, తెల్లని కాగితాలు కలిగిన నోట్ల కట్ట (నేరస్తులు వదిలి వెళ్లినవి) పోలీసులు వారి వద్ద నుండి స్వాధీనం చేసుకున్నారు. ముగ్గురు నిందితులు కలిసి ఆర్ఎంపీ డాక్టర్ శ్రీరామోజు రామాచారి ఇంటికి వెళ్లి వారి దగ్గర డబ్బులను రెట్టింపు చేసే లిక్విడ్ ఉందని, మీ దగ్గర ఏమైనా డబ్బులు ఉన్నచో వాటిని రెట్టింపు చేసి ఇస్తామని ఆశ చూపి నమ్మించగా వారి మాటలు నమ్మిన రామాచారి, అతని బావమరిది బైరోజు అమరేంద్ర చారిలు ఇద్దరు రామాచారి ఇంట్లో రామాచారి కొనుగోలు చేయడానికి తెచ్చిన 33 లక్షల రూపాయలను వారికి చూపించగా నేరస్తులు వారి వెంట తెచ్చుకున్న లిక్విడ్‌ని ఒక బకెట్లో పోసి రెట్టింపు చేస్తామని నమ్మబలికి బకిట్లో ముంచి వీటికి స్టిక్కర్ కోసం హైదరాబాద్ వెళ్లాల్సి ఉంటుందని నమ్మబలికి అక్కడి నుండి డబ్బుతో పారిపోయారు. మోసపోయామని గ్రహించి రామాచారి పోలీసులకు ఫిర్యాదు చేయగా పోలీసుల కేసును ఛేధించారు. ఇట్టి కేసును నల్గొండ డిఎస్పీ కొలను శివరాం రెడ్డి పర్యవేక్షణలో నల్గొండ 2 టౌన్ సర్కిల్ సిఐ బి. డానియల్ కుమార్ ఆధ్వర్యంలో నల్గొండ రూరల్ పోలీస్ స్టేషన్ ఎస్సై జె. శివకుమార్, కానిస్టేబుల్ తిరుమలేష్, కానిస్టేబుల్ జానికి రాములు, హోం గార్డ్ సలీం చాకచక్యంగా వ్యవహరించి నేరస్తులని పట్టుబడి చేసినారు. అని నల్గొండ ఎస్పీ శరత్‌చంద్ర పవార్ వారిని అభినందించారు.

# ఉస్తేల వీరారెడ్డి ఆశయ సాధనకు కృషి చేయాలి

**నారాయణరెడ్డి సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు**



చింతలపాలెం, మేజర్‌న్యూస్ : తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధులు మల్లారెడ్డిగూడెం ప్రాంత కమ్యునిస్టు పార్టీ సీనియర్ నాయకుడు కామ్రేడ్ ఉస్తెల వీరారెడ్డి 6వ వర్ధంతి వేడుకలను సూర్యాపేట జిల్లా చింతలపాలెం మండల కేంద్రంలోని సోమిరె డ్డి వెంకటరెడ్డి స్మారక భవనంలో నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన వీరారెడ్డి విగ్రహానికి పూల మాలవేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం నారాయణరెడ్డి మాట్లాడుతూ వీరారెడ్డి చింతలపాలెం మండలంలో అనేక పోరాటాలు నిర్వహించి పేదలకు భూములు పంచడం, దళితులకు ఇంటి స్థలాలు అందించడం, నిత్యం ప్రజల కోసం పాటు పడ్డ వ్యక్తి అని అన్నారు. యువత వీరారెడ్డిని స్ఫూర్తిగా తీసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ చింతలపాలెం, మేళ్లచెరువు మండల కార్యదర్శులు చింతిరాల రవి, సారెడ్డి పాపిరెడ్డి, అమీర్‌సాబ్, ఉపతల కోటమ్మ, గ్రామ కార్యదర్శి దొంగల అంకారాజు, చిత్తలూరి వీరబాబు, అబ్దుల్ భాష, గోనే అంకయ్య, జియాలుద్దీన్, భీమిశెట్టి పద్మ, సత్యనారాయణ, తాళ్లూరి సత్యం, కోటిరెడ్డి, ధనంజిరెడ్డి చిన్నపరెడ్డి పాల్గొన్నారు.

# పీర్ల పండుగ సందర్భంగా మౌళిక వసతులు కల్పించాలి

**- సయ్యద్ రజా హుసేన్**



భువనగిరి, మేజర్‌న్యూస్ : జూలై-8వ తేది నుండి పీర్ల పండుగ ప్రారంబం అవుతున్న సందర్భంగా భువనగిరి పట్టణంలోని పీర్ల కొట్టము వద్ద సానిటేషన్,వీధీ ధీపాలు,మంచి నీరు వంటి మౌళిక వసతులను కల్పించాలని కోరుతు మున్సిపాల్ కమీషనర్ మరియు మున్సిపాల్ చైర్మన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లను షియా అసోసియేషన్ అధ్యక్షులు హుసేన్ వినతి పత్రంను ఇచ్చారు. ఈ సందర్భంగా హుసేన్ మాటలాడుతు భువనగిరి పట్టణంలోని ఖాజిమహల్లాలో 21వ వార్డు గల బీబీ-క-అలావా పీర్లకొట్టం గల రోడ్డులో ఉన్న గుంతలను పూడ్చుగలరని,మొహర్రం చివరి రోజున హైద్రాబాదహ చౌరస్తా వద్ద గల కర్బలా మైదానం వద్దకు పలు పీర్ల చావిడీల్లో ప్రతిష్టించే పీర్లను ఇట్టి కర్బలా మైదాన్‌కు తీసుకు పోతారని,ఈ సందర్భంగా కులమతాలకు అతీతంగా వేలాది మంది ఈ పండులో పాల్గొంటారని తెల్పారు. అందుకు ఈ మైదానంలో రాళ్లు,చిన్న చిన్న గుంతలు కలవని,వాటిని పూడ్చుగలరని కోరారు.హైద్రాబాద్ చౌరస్తా నుండి దర్గా వరకు హైమాక్స్ లైట్స్ ఏర్పాటు చేయాలని కోరారు.

# జర్నలిస్టుల ఇండ్ల స్దలాల పంపిణీ ప్రక్రియ వేగవంతం చేయాలి

**- సురారపు నరేష్**



గుండాల, మేజర్‌న్యూస్ : గత టిఆర్ఎస్ ప్రభుత్వ హయంలో మండల పరిదిలోని జర్నలిస్టులకు ఇచ్చిన ఇండ్ల స్దలాల పట్టాలు ఇచ్చి,నేటికి ఈ ప్రభుత్వంలో ఇండ్ల స్దలాలు కేటాయించలేదని,వెంటనే జర్నలిస్టులకు ఇండ్ల స్దలాల ప్రక్రియను వేగవంతం చేయాలని మండల టిజెయు అధ్యక్షులు సురారపు నరేష్ ప్రభుత్వాన్ని కోరారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన జర్నలిస్టుల సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొని మాటలాడుతు జర్నలిస్టులకు పట్టాలు చేతికి ఇచ్చారు కాని ,స్దలాలు పంపిణీ చేయలేదని,స్దానిక ఎమ్మెల్యే మరియు ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య చొరవ తీసుకుని ఇండ్ల స్దలాలు కేటాయించి ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమములో మండల ప్రదాన కార్యదర్శి సుధగాని హరికృష్ణగౌడ్,పొన్నగాని యాదగిరి, చిలుకూరి మోహన్, ఆవుల సేరేందర్ తదితరులు పాల్గొన్నారు.

**బీర్ల ఐలయ్యకు మంత్రి పదవి రావాలని**

# పంచముఖ హనుమాన్ స్వామికి టెంకాయలు అర్పించిన ఇంజ నరేష్

రాజపేట, మేజర్‌న్యూస్ : కరోనా కష్ట సమయంలో ఒక ప్రజా నాయకుడిగా ముందుకు వచ్చి,అంబులెన్స్ ఏర్పాటు చేసి ఎంతో మందిని కరోనా మహ్మారి నుండి కాపాడిన నాయకుడు,పేద ప్రజలను ఆపదలో ఆదుకున్న ప్రజాభాంధవుడు ప్రభుత్వ విప్ మరియు ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంత్రి పదవిని ఇవ్వాలని కోరుతు మండల కేంద్రంలోని శివాలయంలోని పంచముఖ హనుమాన్ స్వామికి టెంకాయలను అర్పించారు మండల యూత్ కాంగ్రేస్ అద్యక్షులు ఇంజ నరేష్. ఈ సందర్భంగా మాటలాడుతు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యకు పేదలు అంటే ప్రాణం అని,అధికారం ఉన్న లేకున్న ఎన్నో సేవా కార్యక్రమములను తన ఫౌండేషన్ ద్వా ఆదుకున్న గొప్ప వ్యక్తి అని కొనియాడినారు. అధికారంలో లేకున్న వారు చేసిన సేవలు వెలకట్టలేనివి అని మంత్రి పదవి ఇస్తే,నియోజక వర్గంను రాష్ట్రంలోనే ఆదర్శ నియోజక వర్గంగా మార్చుతారని అన్నారు. ఈ సందర్భంగా మండల ప్రజల తరుపున ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని మంత్రి పదవిని ఇవ్వాలని విజ్ఞప్తి చేస్తున్నట్టు తెల్పారు. ఈ కార్యక్రమములో మండల కాంగ్రేస్ ఆద్యక్షులు నమిల మహేందర్ గౌడ్,కిసాన్ సెల్ రాష్ట్ర కార్యదర్శి బుడిగే పెంటయ్య గౌడ్,యువజన కాంగ్రేస్ జిల్లా కార్యదర్శి బల్ల యాదేశ్,మహిళ ఆద్యక్షురాలు రేణుక,కేదారి, అంకిత, బాలయ్య, లక్ష్మణ్, పాండు,బాలరాజు గౌడ్,శ్రావణ్,బాక్షపతి,వీరేశం,నవీన్ కుమార్, యాదగిరి, శ్రీకాంత్, శ్రవణ్ కుమార్,రామ్‌రెడ్డి,సిద్దులు తదితరులు పాల్గోన్నారు.

# నూతన పాల సంఘం చైర్మన్‌గా ఎద్దు నరసింహులు ఎన్నిక

మండలంలోని దత్తాయిపల్లి గ్రామ పాలసంఘం చైర్మన్‌గా ఎద్దు నరసింహులు ఎన్నికయ్యారు. అలాగే నూతన డైరెక్టర్లుగా గిద్దె సుధాకర్, గుంటి ఆంజనేయులు లను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన చైర్మన్ ఎద్దు నరసింహులు మాట్లాడుతూ పాల సంఘం అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని, సంఘం సభ్యులకు సహాయ సహకారాలు అందజేసి రాబోవు రోజుల్లో పథంలో నడిపిస్తానని అన్నారు. అలాగే నా చైర్మన్ ఎన్నికకు సహకరించిన డైరెక్టర్లకు కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు అన్నారు. ఈ సందర్భంగా పాల ఉత్పత్తిదారులంతా కలిసి నూతన చైర్మన్ డైరెక్టర్లకు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో దత్తాయపల్లి ఎంపిటిసి గిద్దె కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు.



# అంజనీ సిమెంట్ ఫ్యాక్టరీకి నాలుగో నోటీస్

## ఇప్పటి వరకు 3 నోటీసులే ఫైనల్ వీరికి మాత్రం 4

## ఒక్కరోజులో ఏం జరిగింది?

## మళ్లీ 3 రోజుల వ్యవధి

## అంజని సిమెంట్ ఫ్యాక్టరీ అక్రమ కట్టడాలపై ప్రజావాణిలో ధరఖాస్తు

## రంగంలోకి కొత్త పైరవీ దారులు

## సీఐ నుంచి ఫోన్ ఈ రోజు బందోబస్తు అందించలేం మూడు రోజులు గడువు కావాలి




చింతలపాలెం, మేజర్‌న్యూస్ : చింతలపాలెం మండల కేంద్రంలో గల అంజనీ సిమెంట్ ఫ్యాక్టరీ అక్రమ కట్టడాలపై నెల రోజులుగా చింతలపాలెం గ్రామపంచాయతీ నుంచి నోటీసులు వస్తున్నా అంజనీ ఫ్యాక్టరి నుండి స్పందనలేకపోవడంతో లేబర్ కాలనీ కూల్చడానికి మారు బందోబస్తు కావాలని చింతలపాలెం ఎస్ఐకి రెండు రోజుల క్రితమే లిఖిత పూర్వకంగా కంప్లైంట్ ఇచ్చిన చింతలపాలెం గ్రామపంచాయతీ కార్యవర్గం. కానీ ఏం జరిగిందో ఏమోగాని మళ్లీ కొత్తగా నాలుగో నోటీసు అంటూ మళ్లీ 3 రోజులు వ్యవధితో నోటీస్ పంపడం ఆ నోటీసు బందోబస్తుగా సీఐని చేర్చడం మొత్తం మారిపోయిందని చింతలపాలెం ప్రజలు భావిస్తున్నారు. మా గ్రామ పంచాయతీ అభివృద్ధి చెందడం ఎంతమందికి ఇష్టం లేదు అర్థం కావడం లేదని అదే సామాన్యులైతే ఇలా ఉంటదా అని ప్రజలు అనుకుంటున్నారు. సోమవారం జరిగిన ప్రజావాణిలో అంజనీ సిమెంట్ అక్రమ కట్టడాలపై కంప్లైంట్ ఇవ్వటం, పూర్తి ఎంక్వయిరీ కోరకు కమిటీ ఏర్పాటు చేస్తామని కలెక్టర్ డిపిఓ రాయడం జరిగిందని మా గ్రామానికి రావలసిన వాటా మాకు రావాల్సిందేనని చింతలపాలెం యువకులు తేల్చేసి చెప్తున్నారు.

# సాయిమందిరంలో మహా అన్నదానం

## రావూరి రాకేష్, లక్ష్మి దంపతుల కుమార్తె ఆరాధ్య అన్నప్రసాన

కోదాడ, మేజర్ న్యూస్ : నల్లబండగూడెం సాయి మందిరంలో మహా అన్నదానం నిర్వహించారు. చిమిర్యాలకు చెందిన రావూరి రాకేష్, లక్ష్మి దంపతుల కుమార్తె ఆరాధ్య అన్నప్రసాన సందర్భంగా పూజలు, మహా అన్నదానం నిర్వహించారు. ఆలయ చైర్మన్ నల్లపాటి నర్సింహారావు, రావూరి పూర్ణయ్య, నల్లూరి అప్పారావు, అల్సకాని బ్రహ్మయ్య, పీఏసీఎస్ చైర్మన్ రఘుపతి, శరభయ్య, ముత్తవరపు రమేష్, కొత్త బ్రహ్మయ్య, డి నాగేశ్వరరావు పాల్గొన్నారు.



# వీరారెడ్డిపల్లి మదర్ డైరీ పాల సొసైటీ చైర్మన్ తాటికొండ నరసింహులు



వీరారెడ్డిపల్లి గ్రామంలో మదర్ డైరీ పాల సొసైటీ చైర్మన్ ఎన్నిక కోసం ఎలక్ష న్ ఆఫీసర్ వ ంగాల ఉదయ్ కిరణ్ ఆధ్వర్యంలో చైర్మన్‌గా తాటికొండ నరసింహులుని ఏకగ్రీవంగా ఎన్నుకున్న డైరెక్టర్లు జక్కుల వెంకటేష్ యాదవ్, జక్కుల వేమరాజు యాదవ్, తాటికొండ నరసింహులు, తునికి మల్లారెడ్డి, తాటికొండ కనకయ్య రెడ్డబోయిన శ్రీను, పార్వతి శ్రీశైలం, మాజీ చైర్మన్ జక్కుల కిష్టయ్య, నూతన చైర్మన్ మాట్లాడుతూ నాణ్యమైన పాలను పోసి పాలకు ప్రభుత్వం ఇచ్చే ప్రోత్సాహకానలు అందిస్తానని పాలకు డైరీ ఇచ్చే మద్దతు ధర చెల్లించి పాల ఉత్పత్తిదారులను ఆదుకుంటానని ప్రభుత్వం ఇచ్చే 4. రూల ఇన్సెంటివ్ పాల ఉత్పత్తిదారులకు అందిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ చైర్మన్ బిట్ల లక్ష్మి నరసింహారెడ్డి, ఎండపల్లి అంజిరెడ్డి, పార్వతి చింటూ, రెడ్డబోయిన ప్రశాంత్ పాల్గొన్నారు.

# కుకుడాల శివాజీ మృతి బాధాకరం



దేవరకొండ మేజర్ న్యూస్ః దేవరకొండ పట్టణానికి చెందిన కుకుడాల శివాజీ మృతి బాధాకరం అని నల్గొండ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు. మంగళవారం దేవరకొండ పట్టణంలో ఇటీవల మరణించిన శివాజీ కుటుంబ సభ్యులకు మాజీ ఎమ్మెల్యే రవీంద్ర కుమార్ పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శివాజీ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆయన వెంట బిఆర్ఎస్వీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు వేముల రాజు, నియోజకవర్గ అధ్యక్షులు బొడ్డుపల్లి కృష్ణ, యువజన విభాగం మండల అధ్యక్షులు రమావత్ తలసిరాం, పగిడిమర్రి నాగరాజు, జామీర్, తదితరులు ఉన్నారు.

# సేవారత్న జాతీయ అవార్డు అందుకున్న కొర్ర కిషన్ నాయక్

దేవరకొండ మేజర్ న్యూస్ః దేవరకొండ నియోజకవర్గానికి చెందిన కుర్ర కిషన్ నాయక్ సేవారత్న నేషనల్ అవార్డు 2024 సంవత్సరానికి కొర్ర కిషన్ అందుకున్నారు. జూన్ 25 మంగళవారం హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో జరిగిన బహుజన సాహిత్య అకాడమీ 7వ తెలంగాణ రాష్ట్ర కన్ఫరెన్స్‌లో బహుజన సాహిత్య అకాడమీ జాతీయ అధ్యక్షులు నల్లా రాధాకృష్ణ చేతుల మీదుగా అవార్డు అందుకున్నారు. ఈ సందర్భంగా రాధాకృష్ణ మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనార్టీల సాహిత్యాన్ని ముందుకు తీసుకుపోవడం కోసం బహుజన సాహిత్య అకాడమీ దేశంలోని 27 రాష్ట్రాలలో ప్రపంచంలోని 8 దేశాలలో పనిచేస్తూ ఉన్నది. అకాడమీ వారు ప్రతి ఏటా ప్రజా ఉద్యమకారులకు, సంఘసేవకులకు, కవులకు, రచయితలకు, స్వచ్ఛంద సంస్థలకు అందజేస్తున్నట్లు తెలియజేశారు. నల్లా రాధకృష్ణ, దరువు ఎల్లన్న, తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు యం.యం. గౌతమ్, రాష్ట్ర కమిటీ సభ్యులు డా. చింతపల్లి శ్రీనివాస్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.



# మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం



గుండాల మేజర్ న్యూస్ః యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండలంలోని బ్రాహ్మణపల్లి గ్రామానికి చెందిన బిఆర్ఎస్ సీనియర్ నాయకుడు గవ్వల ఐలయ్య ఇటీవలే మృతి చెందారు. బాధిత కుటుంబాన్ని బిఆర్ఎస్ గ్రామశాఖ పరమార్శించి వారి కుటుంబానికి 20వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు ఎం. రామచంద్రు, బిసిల మండల అధ్యక్షులు వట్టిపల్లి రాజు, పిఎసిఎస్ డైరెక్టర్ బండారి శ్రీనివాస్, యూత్ అధ్యక్షులు పూల వెంకన్న, పూల పెద్దిరాజు, కొత్తపల్లి శ్రీనివాస్, మందుల రాజు శ్రీనివాస్ పాల్గొన్నారు.

# సేవాలాల్ సేన జిల్లా కన్వీనర్‌గా రవీందర్ నాయక్

## విధేయతకు దక్కిన గౌరవం

## వరుసగా మూడు సార్లు ఎన్నిక



మేళ్లచెరువు మేజర్ న్యూస్ః సూర్యాపేట జిల్లా సేవాలాల్ సేన కన్వీనర్‌గా జిల్లాలోని మేళ్లచెరువు మండలం హేమ్లా తండాకు చెందిన ధరావత్ రవీందర్ నాయక్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాణ కేంద్రంలో ఏర్పాటు చేసిన ఆ సంఘం ముఖ్య కార్యకర్తల సమావేశంలో సేవాలాల్ సేన వ్యవస్థాపక అధ్యక్షుడు భూక్యా సంజీవ్ నాయక్ నుంచి నియామకపత్రాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా రవీందర్ నాయక్ మాట్లాడుతూ గిరిజన జాతి ఉన్నతికి, జాతీ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని, ఇది సంఘం పట్ల, జాతి పట్ల చూపిన విధేయతకు దక్కిగ గౌరవమని అన్నారు. తన నియామకానికి సహకరించిన రాష్ట్ర, జిల్లా నాయకులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. కాగా వరుసగా మూడోసారి జిల్లా అధ్యక్షుడిగా ఎన్నిక కావడం జాతి, ప్రజల సంఘం పట్ల రవీందర్ నాయక్‌కు ఉన్న అంకిత భావానికి నిదర్శనమని పలువురు నాయకులు కొనియాడారు.

# పేకాట రాయుళ్ల అరెస్ట్

మోత్కూర్ మేజర్ న్యూస్ః మున్సిపల్ పరిధిలోని ఇందిరానగర్ సమీపంలో ఓ ఇంటి నందు పేకాట ఆడుతుండగా సమాచారం తెలుసుకున్న పోలీసులు ఆ పేకాటరాయులను పట్టుకుని వారి వద్ద నుండి 27,040 ల నగదు, 5 మోటార్ సైకిళ్లను స్వాధీనం చేసుకొని సీజ్ చేసినట్లు ఎస్సై శ్రీకాంత్ రెడ్డి తెలిపారు.

# రఘువీర్‌కు సన్మానం

హాలియా, మేజర్‌న్యూస్ : నల్గొండ లోక్‌సభ సభ్యులుగా ప్రమాణస్వీకారం చేసిన కుందురు రఘువీర్ ని సన్మానించిన నల్గొండ జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు గౌని రాజారమేష్ యాదవ్. ఢిల్లీ పార్లమెంటులో నల్గొండ లోక్‌సభ సభ్యులుగా ప్రమాణస్వీకారం చేసిన అనంతరం తెలంగాణ భవన్‌లో ఎంపి కుందూరు రఘువీర్ ని మర్యాదపూర్వకంగా కలిసి శాలువా, పుష్పగుచ్ఛంతో సన్మానించిన నల్గొండ జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు గౌని రాజా రమేష్ యాదవ్. ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొర్ర రామ్ సింగ్ నాయక్, యువజన కాంగ్రెస్ నాగార్జున సాగర్ నియోజక వర్గ అద్యక్షులు పగడాల నాగరాజు యాదవ్, దేవరకొండ నియోజకవర్గ అద్యక్షులు కిన్నెర హరికృష్ణ, ప్రజా ప్రతినిధులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే బాలునాయక్‌కి మంత్రి వర్గంలో చోటు కల్పించాలి

## కొండూరు భవాని పవన్ కుమార్



చింతపల్లి, మేజర్‌న్యూస్ : తెలంగాణ రాష్ట్ర మంత్రివర్గ విస్తరణలో దేవరకొండ ఎమ్మెల్యే బాలు నాయక్‌కి చోటు కల్పించాలని కాంగ్రెస్ పార్టీ జిల్లా యువ నాయకులు, చింతపల్లి ఎంపీపీ కొండూరు భవాని పవన్ కుమార్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెండుసార్లు ఎమ్మెల్యే, ఒకసారి జడ్పీ చైర్మన్ పదవులు చేసిన అనుభవం ఉన్నందున ఆయనకు మంత్రి పదవి కేటాయించాలని అన్నారు. దేవరకొండ నియోజకవర్గం అభివృద్ధి పథంలో ముందుకు సాగాలంటే బాలు నాయక్‌కి మంత్రి పదవి ఇవ్వాలని అన్నారు. దేవరకొండ నియోజకవర్గం ఎమ్మెల్యేతో బాలునాయక్‌కి మంత్రి పదవి ఇస్తే ఈ ప్రాంతంలో యువతకు పరిశ్రమల స్థాపన జరిగి ఈప్రాంత యువతకు ఉద్యోగ అవకాశాలు కలుగుతాయి. కాంగ్రెస్ నాయకులు, గణగోని సాయి రామ్ యాదవ్, కార్యకర్తలు ఉన్నారు.

# యాదాద్రి క్షేత్రంలో తెలంగాణ చీఫ్ సెక్రెటరీ శాంతి కుమారి



యాదగిరిగుట్ట, మేజర్‌న్యూస్ : యాదాద్రి శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయాన్ని తెలంగాణ చీఫ్ సెక్రటరీ శాంతి కుమారి ప్రధాన ఆలయంలోని స్వయంభు మూర్తులను మంగళవారం దర్శించుకున్నారు. మొదటగా ఆలయ అర్చకులు ఆమెకు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. ప్రత్యేకం ఏర్పాట్లనడుమ స్వామి అమ్మవార్లను దర్శించుకుని ఆలయంలోకి ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. ఆలయ ముఖ మండపంలో వేద పండితులచే వేద ఆశీర్వచనం ఆలయ అర్చకులు అందజేశారు. దర్శనం అనంతరం స్వామి వారి చిత్రపటాన్ని, స్వామివారి ప్రసాదాన్ని ఆలయ ఈవో భాస్కర్ రావు శాంతి కుమారికి అందజేశారు.

# సర్వీస్ రోడ్డు కోసం రైతుల ఆందోళన

కోదాడ రూరల్, మేజర్ న్యూస్ : సర్వీస్ రోడ్డు కోసం రైతులు ఆందోళన నిర్వహించారు. కోదాడ నుంచి ఖమ్మం వరకు నాలుగు లైన్ల రహదారిలో భాగంగా దుర్గాపురం వద్ద రింగ్ రోడ్డు నిర్మిస్తున్నారు. తమ వ్యవసాయ భూములకు రాకపోకలు సాగించేందుకు సర్వీస్ రోడ్డు నిర్మించాలని ఆందోళన చేపట్టారు. సర్వీస్ రోడ్డు లేకపోతే తమ భూములకు రెండున్నర కిలోమీటర్లు తిరిగి వెళ్లాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. రోడ్డు విస్తరణ కోసం విద్యుత్ స్తంభాలు, ట్రాన్స్‌ఫార్మర్లు తొలగించారన్నారు. తమకు న్యాయం చేయాలని రైతులు కోరారు. తూములూరి సీతారామరాజు, భూలోకరావు, వనపర్తి నర్సయ్య, తిరపయ్య, పుల్లయ్య, వెంకటేశ్వర్లు, వీరబాబు, బాబ్జి పాల్గొన్నారు.



# హైదరాబాద్ ఇంచార్జి మాధవిలతను కలిసిన పిల్లి రామరాజు యాదవ్



నల్గొండ టౌన్, మేజర్‌న్యూస్ : నల్లగొండలోని మర్రిగూడ బైపాస్ పరిధిలో వెలసిన శ్రీ కళ్యాణ కనక దుర్గమ్మ తల్లి దేవస్థానం మొదటి వార్షికోత్సవం సందర్భంగా ముఖ్య అతిథిగా విచ్చేసిన ప్రముఖ ఆధ్యాత్మికవేత్త బీజేపీ సీనియర్ నాయకులు, హైదారాబాద్ పార్లమెంట్ ఇంచార్జ్ కొంపల్లి మాధవిలతని శాలువాతో సత్కరించిన బీజేపీ రాష్ట్ర నాయకులు పిల్లి రామరాజు యాదవ్. దేవస్థానం వద్ద నిర్వహించిన ప్రత్యేక పూజలో పాల్గొని అనంతరం నల్లగొండ బైపాస్ రింగ్ రోడ్ ఆప్షన్ -3 ద్వారా దాదాపు 3000 కుటుంబాలు ఎక్కువగా పేద కుటుంబాలు కష్టపడి సంపాదించుకున్న పాట్లు, ఇల్లు, భూములు కోల్పోతున్నారని చెప్పారు. మంత్రి తక్కువ ఖర్చుతో తక్కువ నష్టంతో ఉన్న ఆప్షన్ -1, 2ను వదిలేసి తమ అనుచరుల యొక్క లబ్ధికోసం ఆప్షన్ - 3ను ఎంచుకున్నారు అని బీజేపీ రాష్ట్ర నాయకులు, పిల్లి రామరాజు యాదవ్ హైదారాబాద్ పార్లమెంట్ ఇంఛార్జ్ మాధవి లతకు వివరించారు. పిల్లి రామరాజు యాదవ్ భూ నిర్వసితులతో కలిసి మాధవి లతకు వినతి పత్రం అందజేశారు. ఆమె సానుకూలంగా స్పందించి ఢిల్లీకి వెళ్లి కేంద్ర రోడ్డు, రవాణా శాఖమాత్యులు నితిన్ గడ్కరీతో మాట్లాడి భూ నిర్వాసితులకు న్యాయం జరిగేలా అండగా ఉంటానని చెప్పారు.

# కార్యకర్తలకు దిశ నిర్దేశం చేసిన యాదాద్రి జిల్లా బిజెపి అధ్యక్షులు పాశం



భువనగిరి, మేజర్‌న్యూస్ ః భారత దేశంలో ఇందిరా గాంధీ హయంలో 25 జూన్ 1975వ సంవత్సరంలో సుమారుగా 18 నెలలు పాటు ఎమర్జెన్సీని విధించినదని, అందకు ప్రతిపక్ష నాయకులను ఎవరిని కూడ మాటలాడ కుండ జైలులో పెట్టిందని అందుకు నిరసనగా బిజెపి పార్టీ పిలుపు మేరకు భువనగిరి పట్టణంలోని బిజెపి కార్యలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో కార్యకర్తలకు జిల్లా అధ్యక్షులు పాశం భాస్కర్ 13 రోజుల పాటు నిరసన కార్యక్రమాలను నిర్వహించాలని అందుకు దిశ నిర్దేశ్యం చేసారు.అనంతరం ముఖ్య అతిథిగా విచ్చేసిన ఎంఎల్‌సి రాయచందర్‌రావు మాటలాడుతు ఎమర్జెన్సీ సమయంలో ప్రతి పక్ష నాయకులు, ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డారని తెల్పారు.ప్రజాస్వామ్యాన్ని ఖూని చేసినదని తెల్పారు. రోజు రోజుకు కాంగ్రేస్ పార్టీ ప్రజలలో ఉనికిని కోల్పోతున్నదని, తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రేస్ ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయలేకపోతుందని అన్నారు. అందుకు త్వరలోనే ప్రజలు తగిన బుద్ది చెప్పుతారని అన్నారు. ఈ సమావేశంలో దాసరి మల్లేశం, నర్ల నర్సింగ్‌రావు, పోతంశెట్టి రవింధర్, శ్యాంసుందర్ రెడ్డి, పన్నాల చంద్రశేఖర్, రత్నపురం బలరాం, పట్నం కపిల్, లక్ష్మినారాయణ, ఫకీర్ రాజేందర్, కస్తూరి మాధురి, కెవై జయంతి, కృష్ణ,రావుల సంతోష్ తదితరులు పాల్గోన్నారు.

# రేవంత్‌రెడ్డి, అనిల్ కుమార్‌రెడ్డి చిత్రపటాలకు పాలాభిషేకం

## - కొండల్ రెడ్డి

భువనగిరి మేజర్‌న్యూస్ఃఇటివల ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి రైతులకు 2 లక్షల రూపాయాల రుణమాఫీ ప్రక్రియను మొదలు పెట్టినందు మండల పరిదిలోని అనంతారం గ్రామములో కాంగ్రేస్ పార్టీ జిల్లా నాయకులు కొండల్ రెడ్డి ఆద్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి,భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్‌రెడ్డి చిత్రపటాలకు పాలాభిషేకం నిర్వహించి హర్షం వెలబుచ్చినారు. ఈ కార్యక్రమములో మాజీ ఉప సర్పంచ్ విఠల్, వెంకటేశ్,ఎస్సీ సెల్ అధ్యక్షులు ఎర్ర శ్రీరాములు,గ్రామ శాఖ అధ్యక్షులు ఎర్ర మహేష్,నల్ల పాండు, రైతులు అంజమ్మ, ఇందిరమ్మ, ఐటయ్య, సత్యనారాయణ,రాజిరెడ్డి,సత్తయ్య,మల్లారెడ్డి,జంగయ్య,రాంబాబు పాల్గోన్నారు.

# ఔట్ సోర్సింగ్ కార్మికులను పర్మినెంట్ చేయాలి


## దండెంపల్లి సత్తయ్య



నల్గొండ టౌన్, మేజర్‌న్యూస్ : మున్సిపల్‌లో పని చేసే ఎన్ఎంఆర్, పార్ట్ టైం, ఫుల్ టైం డైలీ వెజ్, కాంట్రాక్ట్ ఔట్ సోర్సింగ్ కార్మికులందర్నీ పర్మినెంట్ చేయాలి. రాష్ట్ర వ్యాప్తంగా కార్పొరేషన్, మున్సిపాలిటీల్లో పనిచేస్తున్న కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్ కార్మికులందరినీ పర్మినెంట్ చేయాలని తెలంగాణ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటియు) ఆధ్వర్యంలో జూన్ 26న జరుగు కలెక్టరేట్ ధర్నా జయప్రదం చేయాలని సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి దండెంపల్లి సత్తయ్య కోరారు. మంగళవారం మునిసిపల్ కార్మికుల హాజరు పాయింట్ దగ్గర ధర్నా జయప్రదం చేయాలని ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా సత్తయ్య మాట్లాడుతూ రాష్ట్రంలో మున్సిపాలిటీలలో కాంట్రాక్ట్ ఔట్‌సోర్సింగ్ సేవలను థర్డ్ పార్టీకి అప్పజెప్పాలనే ప్రభుత్వ నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని గతంలో ఉమ్మడి రాష్ట్రంలో అలా చేయడం వల్ల కార్మికులకు నష్టం జరిగిన విషయం గుర్తుకు చేశారు. అలాగే ప్రభుత్వం ప్రకటించబోయే 2వ పి.ఆర్.సిలో కనీస వేతనం 26 వేల రూపాయలుగా నిర్ణయించాలని, అలాగే జీవో నెంబర్ 60, 63లో సూచించిన విధంగా మున్సిపల్‌లో వివిధ విభాగాల కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ కార్మికులకు కేటగిరీలవారిగా వేతనాలు కొనసాగించాలని, మునిసిపల్‌లో పని చేస్తూ చనిపోయిన కార్మికులకు దహన (మట్టి)ఖర్చులు 30వేల రూపాయాలు ఇవ్వాలని, కార్మికులు ఎదుర్కొంటున్న స్థానిక సమస్యలు పరిష్కారం చేయడంలో స్థానిక, కమిషనర్లు, చైర్మన్‌లు, మేయర్లు పట్టించుకోవడం లేదని అన్నారు. అలాగే 26న నల్లగొండ జిల్లా కేంద్రంలో జరిగే మునిసిపల్ ఉద్యోగ కార్మికుల ధర్నాలో జిల్లాలోని అన్ని మునిసిపాలిటీల నుండి పెద్ద ఎత్తున కార్మికులు తరలి రావాలని పిలుపునిచ్చారు. ఈ ప్రచార కార్యక్రమంలో తెలంగాణ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ వర్కింగ్ ప్రెసిడెంట్ పేర్ల సంజీవ కార్యదర్శి పెరిక కృష్ణ, తీగల ఎల్లమ్మ దాసరి జానమ్మ కిరణ్మయి దేవరకొండ నరసింహ దాసరి అనూష పాల్గొన్నారు.

# ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో న్యాయ విజ్ఞాన సదస్సు

## హుజూర్‌నగర్ సీనియర్ సివిల్ జడ్జ్ జిట్టా శ్యాం కుమార్



PROCEEDINGS OF THE CHAIRMAN, MANDAL LEGAL SERVICES COMMITTEE AT HUZURNAGAR.

PRESENT: Dr. M. SHYAM SREE,
I ADDL. DISTRICT JUDGE
FAC CHAIRMAN, MANDAL LEGAL SERVICES COMMITTEE
HUZURNAGAR

Sub: LEGAL AWARENESS CAMPAIGN - Observation of "INTERNATIONAL DAY AGAINST DRUG ABUSE ON 26th JUNE, 2024 - Conduct of Legal Awareness Campaign on 26th June, 2024 in the premises of Govt Degree & Junior College, Huzurnagar at 9.30 A.M. - For attendance and necessary steps - Called for - Request - Reg.

In compliance of circular directions issued in National plan of Action, the Legal Awareness Campaign is scheduled on observation of "INTERNATIONAL DAY AGAINST DRUG ABUSE" on 26th June, 2024 at 9.30 A.M., in the premises of Govt Degree & Junior College, Huzurnagar, in coordination with the Senior Civil Judge and Junior Civil Judge, President, Bar Association and Advocate Members of Mandal Legal Services Committee, Huzurnagar and all are requested to attend the scheduled Programme.

CHAIRMAN
MANDAL LEGAL SERVICES COMMITTEE

To
1. The Senior Civil Judge, Huzurnagar
2. The Junior Civil Judge, Huzurnagar
3. The President & Members of Bar Association, Huzurnagar.
4. Panel Advocates & Retainer Lawyers, Huzurnagar.
5. The CI of Police, Huzurnagar
6. The SI of Police, Huzurnagar
7. The PLVs Huzurnagar
8. Principal, Govt Degree College, Huzurnagar.
9. Principal, Junior College, Huzurnagar.

హుజూర్‌నగర్, మేజర్‌న్యూస్ ః అంతర్జాతీయ మాదక ద్రవ్యాల నియంత్రణ దినోత్సవాన్ని పురస్కరించుకొని బుధవారం పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల యందు న్యాయ విజ్ఞాణ సదస్సును నిర్వహించనున్నట్లు హుజూర్‌నగర్ సీనియర్ సివిల్ జడ్జ్ జిట్టా శ్యాం కుమార్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. మాధక ద్రవ్యాల వినియోగం వల్ల జరిగే దుష్పరిణామాలు, దుష్ఫలితాలు, వాటిని విక్రయించినా లేదా వినియోగించినా చట్టం ప్కరాం ఎదురుకాబోయే సాధక బాదకాలను పలువురు న్యాయవాదులు ఈ సందస్సులో విద్యార్థి, విద్యార్థులకు సవివరంగా వివరించి వారికి మాదక ద్రవ్యాల వినియగం పట్ల పూర్తి అవగాహన కల్పిస్తారని ఆయన తెలిపారు. న్యాయవాదులు, విద్యార్థిని విద్యార్థులు ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

# నామాల లక్ష్మీనర్సింహ స్వామి ఆలయ నూతన కమిటీ ఎన్నిక



కోదాడ, మేజర్‌న్యూస్ : తొగర్రాయి గ్రామంలోని నామాల లక్ష్మీనర్సింహ స్వామి ఆలయ పునఃనిర్మాణం కోసం నూతన కమిటీని ఎన్నుకున్నారు. ఆలయ కమిటీ నూతన చైర్మన్‌గా కన్నెబోయిన సత్యనారాయణ, కార్యదర్శిగా బాలెబోయిన వెంకటేశ్వర్లు, ట్రెజరర్‌గా బాలెబోయిన గోపయ్య, గౌరవ సలహదారులుగా అమరనేని వెంకటేశ్వరరావు, మాజీ సర్పంచ్ దొంగల లక్ష్మీనారాయణలను ఎన్నుకున్నారు. మాలాద్రి, నర్సయ్య, సైదులు, వెంకటనారాయణ, మధు, వీరబాబు, శ్రీను, రామారావు, నాగరాజు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# విద్యాశాఖ అధికారి ఆకస్మిక తనికి





హాలియా, మేజర్‌న్యూస్ : అనుముల మండల పరిధిలోని పాఠశాలలను ఆకస్మిక తనిఖీ చేయడం జరిగినది. జిల్లా విద్యాశాఖ అధికారి బొల్లారం బిక్షపతి మండలంలోని ప్రాథమిక పాఠశాల మారేపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మారేపల్లి ప్రాథమిక పాఠశాల పులిమామిడి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పులిమామిడిలను సందర్శించడం జరిగింది. పాఠశాలలో అమ్మ ఆదర్శ పాఠశాల కింద మంజూరైన పనులను పరిశీలించారు. అదేవిధంగా ప్రతి తరగతి గదికి వెళ్లి విద్యార్థులను చదివించి సమాధానాలు రాబట్టారు. మధ్యాహ్న భోజనం పరిశీలించడం జరిగింది. విధుల పట్ల నిర్లక్ష్యం ఉంటే చర్యలు తప్పవని హెచ్చరించినారు ప్రతి పాఠశాలలో విద్యార్థుల నమోదు పెంచాలని నాణ్యమైన విద్యను అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీను, జితేందర్ రెడ్డి నరసింహ చారి సునీత ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

### శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయ

# పంచమ వార్షిక మహోత్సవ ఆహ్వానము

పి.ఏ.పల్లి, మేజర్‌న్యూస్ : ఆదివారం పీఏపల్లి మండల జడ్పిటిసి నల్లగొండ జిల్లా ఫ్లోర్ లీడర్ అలుగుబెల్లి శోభారాణి ఏవీ రెడ్డి ఆధ్వర్యంలో ఉదయం గం" 6.30నిలకు. సుప్రభాతం మంగళ వాయిద్యాలు మంగళ తోరణం. "8:05నిల నుండి గణపతి పూజ, స్వస్తి వాచనము, అఖండ దీపారాధన స్వామి వార్లకు దీపారాధన, అభిషేకం, అలంకరణ, హెూమం, పూర్ణాహుతి జరుపబడును. 11.00 గంటలకు శ్రీ వెంకటేశ్వర స్వామి కళ్యాణం జరుపబడును. మధ్యాహ్నం 12:30ని"ధూప, దీప నైవేద్యం, మంత్రపుష్పం, వేద ఆశీర్వచనం, తీర్థ ప్రసాద వితరణ. సోమవారం ఉదయం గ్రామ ప్రజలు బొడ్రాయి దగ్గర బోనాలు సమర్పించుకోవాల్సిందిగా కోరుచున్నాము. కావున పీఏ పల్లి గ్రామ ప్రజలు భక్తులు పెద్దలు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిందిగా కోరుచున్నాము.

# వాయు పుత్రునికి ఆకు పూజ



యాదగిరి కొండ, మేజర్‌న్యూస్ : యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహస్వామి సన్నిధిలో మంగవారం క్షేత్రపాలకుడు వాయు పుత్రునికి శాస్త్రోక్తంగా నాగ వల్లి దళార్చనలు కొనసాగాయి. శ్రీ లక్ష్మీ నరసింహ స్వామికి నిత్యారాధనలు జరిగాయి. విష్ణు పుష్కరిణి చెంత గల వాయు పుత్రునికి అర్చక బృందం మాన్య సూక్త పటణాలతో అభిషేకం నిర్వంహించారు. సింధూరం వివిధ రకాల పూల మాలలతో స్వామిని అలంకరించి సహస్ర నామ పటణాలతో నాగవల్లి దలార్చన నిర్వహించారు. ప్రధాన ఆలయంలో స్వయంభూలను కవచం మూర్తులను పూజించిన అర్చకులు మండపంలో ఉత్సవమూర్తులకు అభిషేకించి అర్పించారు. పాత గుట్టలో వాయు పుత్రునికి ఆకు పూజ నిర్వహించారు. మంగళవారం వివిధ కైంకర్యాలలో వచ్చిన ఖజానా 22,11,322.

# చింతపల్లి ప్రెస్ అసోసియేషన్ నూతన కమిటీ ఎన్నిక



చింతపల్లి, మేజర్‌న్యూస్ : చింతపల్లి మండల ప్రెస్ అసోసియేషన్ నూతన కమిటీ ఎన్నిక ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ప్రెస్ అసోసియేషన్ అధ్యక్షుడిగా అలీ(వార్త పత్రిక), ఉపాధ్యక్షుడిగా కేశగోని పరమేశ్వర్ (నమస్తే తెలంగాణ), ప్రధాన కార్యదర్శిగా ఆరెకంటి రాధాకృష్ణ (ప్రజాపక్షం), కోశాధికారిగా గోవిందు ప్రసాద్ (వి3 న్యూస్ ఛానల్), సహాయ కార్యదర్శులుగా జెల్లా. నర్సింహా (నవతెలంగాణ), కేశగొని వెంకటేష్ (మన తెలంగాణ), పోల అశోక్ (సూర్య), గౌరవ అధ్యక్షులుగా బాబన్న (నినాదం), పుప్పాల వెంకటేశ్వర్లు (మనసాక్షి), కార్యవర్గ సభ్యులుగా వనమాల వెంకటేష్, మొక్తాల శేఖర్, జోగు వెంకటేష్, ప్రవీణ్ శర్మ, పసునూరి వెంకటేష్, విఠల్, సతీష్, సత్యనారాయణ తదితరులు ఉన్నారు.

# రైతు భరోసా పై రైతుల సలహాలు, సూచనలు

పెన్‌పహాడ్, మేజర్‌న్యూస్ : మండల కేంద్రంలోని రైతు వేదికలో మంగళవారం నిర్వహించిన రైతునేస్తం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు రైతు భరోసా పథకం విధి నిర్వహణలో తీసుకోవలసిన ప్రామాణికల గురించి వివిధ జిల్లాల రైతుల నుండి సలహాలు, సూచనలు తీసుకున్నారు. ఈ సందర్భంగా రైతుల నుండి అభిప్రాయాన్ని సేకరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి జి శ్రీధర్ రెడ్డి, మండల వ్యవసాయ అధికారి బి కృష్ణ సందీప్, కేవీకే శాస్త్రవేత్తలు కిరణ్, ఆదర్శ్, సూర్యపేట డివిజన్ వ్యవసాయ అధికారులు ఆశాకుమారి, దినకర్, దివ్య, క్లస్టర్ ఏఈఓ డి.సంధ్య, వ్యవసాయ విస్తరణ అధికారులు, రైతులు ఊరుకొండ రాధాకృష్ణ, రంగినేని లక్ష్మి కాంతరావు, విజయ్ కుమార్, మోహన్ రావు, దేవేందర్, మాధవరావు, వెంకులు, నగేష్, దుర్గయ్య, మహబూబ్ ఆలీ, సముద్రాల లక్ష్మయ్య, నాగసరి పాల్గొన్నారు.



# రేపో మాపో ప్రాణం పోయేలా ఉంది

### నా వారసులకు నా భూమి దక్కేలా చూడండి అని ఎమ్మెల్యేకు వినతి



మునుగోడు, మేజర్‌న్యూస్ : మునుగోడు మండల కేంద్రానికి చెందిన పందుల దుర్గయ్య తండ్రి మైసయ్య మునుగోడు ఎంఎల్ఏ కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి రాసిన లేఖ అందరినీ ఆలోచింప చేస్తుంది. మంగళవారం మునుగోడు ఎంఎల్ఏ కు రాసిన లేఖ సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది.మా తండ్రి మైసయ్య పేరు మీద సర్వే నెంబర్‌లు 916, 917, 931, 932, 933 పట్టా భూమిని కలిగి ఉన్నానని వారసత్వంగా వస్తున్న మాభూమినీ కొన్ని అనివార్య కారణాల వలన మేము రికార్డులో నమోదు చేసుకోలేదని వాపోయారు. ఇట్టి వారసత్వ భూమిపై కొంత మంది వ్యక్తులు దౌర్జన్యంగా ఈ భూమి మాది అంటూ మాపై, మా కుటుంబ సభ్యులపై బెదిరింపులకు పాల్పడుతూ బెదిరిస్తున్నారని అవేదన వ్యక్తం చేశారు. అట్టి భూమిని పట్టా కాకుండా చేస్తునారన్నారు. నా వారసత్వంగా వచ్చిన భూమిని నా వారసులకు దక్కేలా చూడండి అని ఎంఎల్ఏను వేడుకున్నారు.

# అంత మా ఇష్టం రోడ్డంతా మా సొంతం

### - వాహనాదారుల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్న వైన్స్ షాప్ నిర్వాహకులు



మునుగోడు, మేజర్‌న్యూస్ : అంత మా ఇష్టం రొడ్డంతా మా సొంతం అన్నట్టుగా వైన్స్ నిర్వాహకులు మునుగోడు మండల కేంద్రంలో తయారు అయ్యారని స్థానికులు తీవ్రంగా విమర్శిస్తున్నారు. మంగళవారం సాయంత్రం మునుగోడు మండల కేంద్రంలోని చౌటుప్పల్ రోడ్డులో గల మద్యం షాపుకు వచ్చిన సరుకును దించుకునేటప్పుడు వాహనాన్ని రోడ్డుకు అడ్డంగా పెట్టడంతో వాహనదారులు తీవ్రంగా ఇబ్బందులూ గురి అయ్యారని పలువురు ఆరోపించారు.మద్యం షాప్ నిర్లక్ష్యం వాహనదారులకు శాపంగా మారారని పలువురు అవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇకనైనా మద్యం నిర్వాహకులపై నిఘా పెట్టిన వాహనదారులకు ఇబ్బందులు లేకుండా చూడాలని అధికారులకు వేడుకుంటున్నారు. రోడ్డుకు అడ్డంగా మద్యం వాహనం నిలపకుండ చూడాలని కోరుతున్నారు.

# ప్రైమరీ సూల్క్‌లో చేతి పంపును రిపేరు చేయించిన కౌన్సిలర్



భువనగిరి మేజర్‌న్యూస్ : భువనగిరి పట్టణంలోని 8వ వార్డులోని రాంనగర్ కాలనీలో ఉన్న ప్రభుత్వ ప్రైమరీ పాఠశాలలో చేతి పంపు రిపేరు కావడంతో విషయం తెలుసుకున్న వార్డు కౌన్సిలర్ పంగరెక్క స్వామి వెంటనే మున్సిపాల్ సిబ్బందిని పిలిచి,చేతి పంపును రిపేరు చేయించి,విద్యార్దులకు నీటి వసతిని కల్పించారు. ఈ కార్యక్రమ ములో ఎచ్ఎం శంకర్, మున్సిపాల్ సిబ్బంది తదితరులు పాల్గోన్నారు.

## ఆసుపత్రి పరిసరాలను శుభ్రంగా ఉంచి రోగులకు నాణ్యమైన భోజనంను అందించాలి

### జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రసవాల సంఖ్య మరింత పెరిగేలా చూడాలని హైదరాబాద్ జిల్లా కలెక్టరు అనుదీప్ దురిశెట్టి వైద్యులను సూచించారు. మంగళవారం హైదరాబాద్ నగరంలోని అమీర్‌పేట్ ప్రభుత్వ ఆసుపత్రిని జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆసుపత్రిలోని అన్ని వార్డులను, ఓ.పి., ల్యాబ్,ఐ.సి. యు.యూనిట్, మెటర్నిటీ,భోజనశాల వార్డులను, టాయిలెట్, ఆక్సిజన్ యూనిట్, క్యాంటీన్‌లను ఆయన స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రోగులతో,బాలింతలతో స్వయంగా ముచ్చటించి, వారి బాగోగులు,ఆసుపత్రి డాక్టర్ల సిబ్బందిద్వారా లభిస్తున్న వైద్య సేవల గురించి అడిగితెలుసుకున్నారు. అనంతరం వైద్యులతో మాట్లాడుతూ ఆసుపత్రిలో డెలివరీస్ మరిన్ని పెరిగేలా వైద్యులు తగిన చర్యలు తీసుకోవాలని, ఆరోగ్యశ్రీ సేవలను నమోదు చేయాలని, ఆరోగ్యశ్రీ కిట్‌లను అందించాలని వైద్యులకు సూచించారు. ఆసుపత్రి ఆవరణ, భోజనశాల,టాయిలెట్స్‌లను పరిశుభ్రంగా ఉంచాలని,రోగులకు ఏలాంటి ఇబ్బంది కలుగకుండా మెరుగైన వైద్య సేవలను రోగులకు అందించాలన్నారు. ఆసుపత్రి నిర్వహణ మెరుగ్గా ఉండాలని,ఆసుపత్రి పని వేళల్లో వైద్యులు,సిబ్బంది సకాలంలో వచ్చేలా చూడాలన్నారు. ప్రభుత్వ ఆసుపత్రులపై పూర్తి నమ్మకం కలిగేలా వైద్య సేవలు అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో డి.సి.హెచ్.ఎస్. డా. సునీత,డి.ఎం. అండ్ హెచ్.ఓ. అధికారి డా. జె. వెంకటి,ఆసుపత్రి సూపరిం టెండెంట్ డా. రౌఫ్,సివిల్ సర్జన్ డా. దశరథ్,డా. మహేష్‌తోపాటు వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర మంత్రులను సన్మానించిన రవికుమార్ యాదవ్,కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి,బీజేపీ నేతలు



గచ్చిబౌలి,మేజర్ న్యూస్ : కేంద్ర మంత్రులుగా ఎన్నికైన తెలంగాణ రాష్ట్రానికి చెందిన సికింద్రాబాద్ పార్లమెంట్ సభ్యులు కిషన్ రెడ్డి (కేంద్ర బొగ్గు మరియు గనుల శాఖ), కరీంనగర్ పార్లమెంటు సభ్యులు బండి సంజయ్ కుమార్ (కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి) అదేవిదంగా మల్కాజిగిరి పార్లమెంట్ సభ్యులు ఈటెల రాజేందర్, మహబూబ్ నగర్ పార్లమెంటు సభ్యులు డి.కే అరుణ ని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంటెస్టెడ్ ఎమ్మెల్యే ఎం.రవికుమార్ యాదవ్ గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ ఢిల్లీలోని వారి నివాసంలో ప్రత్యక్షంగా కలిసి శాలువతో సత్కరించి వారికి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్బంగా శేరిలింగంపల్లి బీజేపీ నాయకులు మాట్లాడుతూ..ఢిల్లీలో బీజేపీ ఎంపీ అభ్యర్థులను కలువడం చాలా సంతోషంగా ఉందని, నియోజకవర్గం అభివృఎద్ధికి తమ వంతు కృఎషి ఉంటుందని తెలిపారని అన్నారు. గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి మాట్లాడుతూ డివిజన్ అభివృఎద్ధిలో కూడ బిజెపి మరింత బలపడడానికి కృఎషి చేస్తానని ఈ సందర్బంగా ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో మాదాపూర్ కంటేస్టెడ్ కార్పొరేటర్ రాధాకృఎష్ణ యాదవ్, శేరిలింగంపల్లి బీజేపీ నాయకులు ఏల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఆసుపత్రులలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలి

- ఏఐవైఎఫ్ హైదరాబాద్ జిల్లా సమితి డిమాండ్
- ప్రభుత్వ ఆస్పత్రుల్లో అన్ని రకాల మందులను పేషంట్‌లకు అందుబాటులో ఉంచాలి
- నాంపల్లి ఏరియా ఆసుపత్రిలో సర్వే నిర్వహించిన ఏఐవైఎఫ్ ప్రతినిధి బృందం



హైదరాబాద్,మేజర్ న్యూస్ ప్రతినిధి :హైదరాబాద్ జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని ,ఏఐవైఎఫ్ హైదరాబాద్ జిల్లా సమితి డిమాండ్ చేసింది. జిల్లా వ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ ఆసుపత్రులలో అన్ని రకాల మందులను పేషంట్ లకు అందుబాటులో ఉంచాలని,కొరతగా ఉన్న డాక్టర్లు,నర్సులను భర్తీ చేయాలని డిమాండ్ చేస్తూ, అఖిల భారత యువజన సమాఖ్య (ఏఐవైఎఫ్) హైదరాబాద్ జిల్లా సమితి ఆధ్వర్యంలో మంగళవారం నాంపల్లి ఏరియా ఆసుపత్రిని ఏఐవైఎఫ్ ప్రతినిధి బృందం పలు అంశాలపై సర్వే నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఏఐవైఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కల్లూరు ధర్మేంద్ర,ఏఐవైఎఫ్ హైదరాబాద్ జిల్లా కార్యదర్శి నెర్లకంటి శ్రీకాంత్ లు సంయుక్తంగా మాట్లాడుతూ ప్రజా ఆరోగ్యం పట్ల రాష్ట్రప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. అన్ని ప్రభుత్వ ఆసుపత్రులలో అన్నిరకాల డయాగ్నోసిస్ సేవలను ప్రజలకు అందుబాటులో ఉంచాలన్నారు . ప్రభుత్వ ఆసుపత్రులలో మెరుగైన వైద్యసేవలను బాధ్యతతో అందించాలని డిమాండ్ చేశారు. నాంపల్లి ఏరియా ఆసుపత్రిలో గత ఐదు రోజులుగా రక్త పరీక్ష సేవలు ఆన్లైన్ ఎర్రర్ కారణంగా అందుబాటులో లేవని,దీని వలన పేషంట్ లు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు అని తెలిపారు. సదరు ఆసుపత్రిలో మందుల కొరత ఉందని,మరుగుదొడ్లు సౌకర్యంగా లేవని, మరుగు దొడ్లకు సూచిక బోర్డ్ లేవు, ఆసుపత్రి ఔట్ పేషెంట్ వార్డ్ పై కప్పు పెచ్చులు పడిపోతున్నాయి, సత్వరమే మరమ్మతులు చేయాలలి, నూతన భవనాన్ని నిర్మించాలి, బాలింతలకు గత ప్రభుత్వం లో ఇచ్చిన కిట్లను ఇవ్వడం లేదన్నారు. ఆ కిట్లను మరల పునరుద్ధరణ చేసి అందరికీ ఇవ్వాలని కోరారు .ఆసుపత్రిలో సిటీ స్కాన్ పరీక్షా కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని, ఆసుపత్రి ఆవరణలో అపరిశుభ్రంగా చెత్తా చెదారాలతో ఉన్నదని సర్వేలో పొందుపరిచామని వారు తెలిపారు. కాంట్రాక్ట్ పద్ధతిలో ఉన్న డాక్టర్లు, ఇతర వైద్య సిబ్బందిని పర్మనెంట్ చేయాలని డిమాండ్ చేశారు. ఆసుపత్రిలో సెక్యూరిటీ ఏజెన్సీ ఏగిల్ గ్రూప్ సిబ్బందికి మూడు నెలలుగా జీత భత్యాలు చెల్లించలేదని చెప్పారు. సర్వే అనంతరం



ఏఐవై ఎఫ్ ప్రితినిధి బృందం ఆసుపత్రిలో నెలకొన్న సమస్యలను ఏరియా ఆసుపత్రి ఆర్ఎంఓ శ్రీదేవి కు వినతిపత్రం ద్వారా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ హైదరాబాద్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ షేక్ మహమూద్, జిల్లా కార్యవర్గ సభ్యులు మాజీద్ అలీ ఖాన్, కళ్యాణ్ ,బాలు ,విజయ్ ,వంశి, సీనియర్ కార్మిక నేత చెట్టుకింద శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు



## రైతుల మద్దతు ధరకు చట్టబద్ధత కల్పించాలి

### మాజీ ఎంపీ, మంత్రి వడ్డే శోభనాధీశ్వరరావు డిమాండ్



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : స్వామినాథన్ కమిషన్ సిఫారసుల మేరకు రైతుల మద్దతు ధర బిల్లుకు పార్లమెంట్లో చట్టబద్ధత తేవాలని మాజీ ఎంపీ, మంత్రి వడ్డే శోభనాధీశ్వరరావు బిజెపి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు మంగళవారం బషీర్బాగ్ ప్రెస్ క్లబ్ లో సంయుక్త కిసాన్ మోర్చా ప్రతినిధులు వీసా కిరణ్ కుమార్ ,జే సాగర్, మురళీధర్ రెడ్డి ,కన్నెగంటి రవి, మండల వెంకన్న, జక్కుల వెంకటేశ్వర్లు లతో కలిసి ఆయన విలేకరులతో మాట్లాడారు. రైతులు పండించిన అన్ని రకాల పంటలకు మద్దతు ధరలు ప్రకటించి, కొనుగోలు గ్యారంటీ చేయాలని కోరారు. వాస్తవ సాగుదారులకు రుణమాఫీ చేయాలని, రైతులకు వడ్డీ లేని రుణాలు అందించాలని, కౌలు రైతులను గుర్తించాలని ప్రధాని మోడీ కి విజ్ఞప్తి చేశారు. కార్పొరేట్ శక్తులకు 16 లక్షల కోట్ల రుణమాఫీ చేసిన బిజెపి ప్రభుత్వం, రైతు రుణాలను మాఫీ చేయలేకపోవడం బాధాకరమని వాపోయారు. వచ్చే జులై 10న ఢిల్లీలో సంయుక్త కిసాన్ మోర్చా జాతీయ సమావేశం నిర్వహిస్తామని తెలిపారు. దీనిలో దేశవ్యాప్తంగా ఉన్న రైతు సంఘాల నేతలు పాల్గొని భవిష్యత్ ఉద్యమ కార్యాచరణను రూపొందిస్తారని స్పష్టం చేశారు.

## బోనాల పండుగ నిధుల కోసం దరఖాస్తు చేసుకోండి

### ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



కాప్రా, మేజర్ న్యూస్.. ఉప్పల్ నియోజకవర్గ పరిధిలోని అన్ని డివిజన్ల బోనాలకు సంబంధించిన నిధుల కేటాయింపు కోసం నిర్వహణ కమిటీలు హబ్సి గూడ లోని ఆంజనేయ స్వామి దేవాలయంలో అప్లికేషన్ పత్రాలు దేవాలయ కార్యనిర్వహణాధికారి కి అందజేయాలని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి తెలిపారు. గత సంవత్సరం దరఖాస్తు చేసుకున్న వారు కూడా మరల దరఖాస్తు చేసుకోవాలి అని ఆయన అన్నారు ఆశాడ బోనాల ఉత్సవాల కు అన్ని ఏర్పాటు చేస్తున్నట్లు త్వరలోనే అన్ని శాఖల అధికారులతో సమీక్ష సమావేశం ఏర్పాటు చేస్తామని ఆయన తెలిపారు.

## అండర్ పాస్ నిర్మాణం వద్దు - ఫ్లై ఓవర్ నిర్మాణమే కావాలి

### ప్రజలకు ఇబ్బందులు కలిగించే పనులు అధికారులు చేపట్టవద్దు

### కార్పొరేటర్లు కళ్లెం నవజీవన్‌రెడ్డి, కొప్పుల నర్సింహ్మారెడ్డి, బిజెపి నాయకులు సామ రంగారెడ్డి



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃవిజయవాడ జాతీయ రహదారి అభివృద్ధిలో భాగంగా ప్రజలకు ఇబ్బందులు కలుగచేసేటటువంటి పనులు రోడ్డు భవనాల శాఖ అధికారులు చేపట్టవద్దని జిహెచ్‌ఎమ్‌సి కార్పొరేటర్లు కళ్లెం నవజీవన్‌రెడ్డి, కొప్పుల నర్సింహ్మారెడ్డి, బిజెపి రంగారెడ్డి అర్బన్ జిల్లా అద్యక్షులు సామ రంగారెడ్డిలు డిమాండ్ చేశారు. మంగళవారం వనస్థలిపురం పనామా చౌరస్తావద్ద నిర్మిస్తున్న అండర్ పాస్ పనులను వెంటనే నిలిపి వేసి ఫ్లై ఓవర్ నిర్మాణం చేపట్లాని భారతీయ జనతా పార్టీ రంగారెడ్డి జిల్లా అర్బన్ అధ్యక్షులు సామ రంగారెడ్డి ఆధ్వర్యంలో ఎల్బీనగర్ నియోజకవర్గం కార్పొరేటర్లు, నాయకులు నిరసన వ్యక్తం చేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ అండర్ పాస్ నిర్మించడం వల్ల రోడ్డు ఇరువైపులా ఉన్న కమర్షియల్ షాప్స్ వారికి వ్యాపారం తగ్గిపోతుందని, అంతేకాకుండా పరిసర ప్రాంత కాలనీల వాసులకు కూడా పలు సమస్యలు ఏర్పడతాయని అందుకోసం అండర్ పాస్‌లకు బదులుగా ఫ్లై ఓవర్ నిర్మాణాలు చేపట్టాలని వారు తెలిపారు. పనామా వద్దే కాకుండా హయత్‌నగర్ చౌరస్తా వద్ద కూడా అండర్ పాస్ నిర్మాణం ఉందని, హయత్‌నగర్ చౌరస్తా వద్ద ఎట్టి పరిస్తితుల్లో అండర్ పాస్ నిర్మాణం చేపట్టనీయమని, అందుకోసం పిల్లర్‌లతో కూడిన ఫ్లై ఓవర్ నిర్మాణాలు చేపట్టాలని వారు విజ్ఞప్తి చేశారు. అండర్ పాస్ నిర్మించడం వలన మన్సూరాబాద్, సహారా రోడ్డు మార్గంలో ఉన్నటువంటి కాలనీలకు కనెక్టివిటీ రోడ్డు లేక పోతె ప్రయాణాలకు ప్రజలు ఇబ్బందులు పడతారని, సుష్మ చౌరస్తా వద్ద కచ్చితంగా వాహనాలకు యుటర్న్ పెట్టాలని వారు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ ప్రేమ్ మహేందర్‌రెడ్డి, బిజెపి నాయకులు జక్కిడి ప్రభాకర్‌రెడ్డి, కొత్త రవీందర్‌గౌడ్, మాజీ కౌన్సిలర్ నీళ్ల అంజన్‌కుమార్‌గౌడ్, తడకమళ్ల విజయ్‌కుమార్, నూతి శ్రీనివాస్, రామేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

# సాహెబ్‌నగర్‌లో మాయమైన రాచకాలువ

● సౌభాగ్యనగర్‌లో రాచకాలువను పరిశీలించిన అధికారులు ● మాయమైన రాచకాలువ స్థానంలో రహదారి, నిర్మాణాలు ● సర్వే చేసి మార్కు చేశామన్న అధికారులు



వనస్థలిపురం,మేజర్‌న్యూస్‌ఃహయత్‌నగర్ మండలం సాహెబ్‌నగర్ కలాన్ పరిదిలోని సర్వేనెంబర్ 125లో గల రాచకాలువను మంగళవారం అధికారులు పరిశీలించారు. రాచకాలువ గల ప్రాంతంలో అక్రమ నిర్మాణాలు జరుగుతున్నాయని కాలనీల వాసుల ఫిర్యాదు మేరకు మండల తాహశీల్దార్ ఇరిగేషన్ అధికారులతో కలిసి పర్యటించి కాలును పరిశీలించారు. కాలువ ప్రాంతంలో సాగిన నిర్మాణంలోని కొంత భాగం ఎఫ్‌టిఎల్ పరిధిలోకి వస్తుందని అంతకు గాను మార్కింగ్ కూడా చేసినట్లు సందర్భంగా ఎమ్మార్వోతెలిపారు. ఈ సందర్భంగా తాము నిర్వహించిన ఆధారంగా రిపోర్ట్‌ను ఇరిగేషన్ అదికారులకు పంపిస్తామని ఎమ్మార్వో తెలిపారు. ప్రభుత్వ స్థలాలు, కాలువలు ఆక్రమిస్తే కఠిన చర్యలు తప్పవని ఈ సందర్భంగా ఆమె హెచ్చరించారు. అయితే కాలువలో ఉన్న నిర్మాణాలకు జిహెచ్‌ఎమ్‌సి అనుమతులు ఎలా ఇచ్చిందనే విషయంపై కాలనీ వాసులు విస్మయం వ్యక్తం చేస్తున్నారు. మొదటి నుంచి కాలనీ లే అవుట్ కాలువ ప్రాంతంలో నిర్మాణం జరిగే ప్లాట్లకు సంబంధం లేదని, రాచకాలువను ఆక్రమించి నిర్మిస్తున్నారని కాలనీ వాసులు ఫిర్యాదు చేస్తే టౌన్ ప్లానింగ్ అధికారుల, ఇరిగేషన్ అధికారులు, రెవిన్యూ అధికారులు పలుమార్లు వచ్చి పరిశీలించారే తప్ప నియంత్రించ లేక పోయారని కాలనీ వాసులు అధికారుల తీరు పట్ల అసహనం వ్యక్తం చేస్తున్నారు. ఇరిగేషన్, రెవిన్యూ, టౌన్ ప్లానింగ్ అధికారుల సమన్వయం లోపంతో రాచకాలువ మాయమైందని కాలనీ వాసులు కబ్జాకు గురయిందని కాలనీ వాసులు, రైతులు ఆరోపిస్తున్నారు. ఏది ఏమైనా ఈ విషయంపై ఉన్నతాధికారులు దృష్టి సారించి ఏండ్ల నాటి రాచకాలువను పునరుద్దరించాలని కోరుతున్నారు.

# వారాహీ దేవి నవరాత్రులు జులై 6 నుండి 14 వరకు



ఎల్ బి నగర్, మేజర్ న్యూస్ : ఆర్కే పురం లోని కుర్తాల పీఠం వారాహి సమేత శ్రీ ప్రత్యంగిరా పరమేశ్వరి దేవాలయములో శ్రీ వారాహి దేవి నవరాత్రులు జులై 6 నుండి 14 వరకు జరుగును. నవరాత్రుల కరపత్రమును ఈరోజు దేవాలయములో భక్తుల సమక్షంలో ఆవిష్కరించారు. ఆలయ సెక్రటరీ మునిపల్లె శ్రీనివాస్ మాట్లాడుతూ నవరాత్రులలో ప్రతిరోజు ఉ..6.30..విశేష అభిషేకము, ఉ.10.30 మహిళలచే కుంకుమార్చన, సా.6.00... రోజు ఒక పారాయణము. లలితా, విష్ణు, సౌందర్య లహరి, హనుమాన్ చాలీసా పారాయణము. రా.7.30.. మహా నక్షత్ర హారతులు. జూలై 10 సా.6.00 లకు.. లక్ష బిల్వార్చన, జూలై 12 సా.6.00 లకు.. లక్ష పుష్పార్చన జరుగుతాయని తెలిపారు. వివరములకు సెల్ 8977788066 లో సంప్రదించాలని కోరారు. కార్యక్రమములు విట్టల్ శర్మ, సాయి కుమార్ శర్మ , అరుణ , హేమ , విజయలక్ష్మి, సుగుణ, భవాని, అవనిక తదితరులు పాల్గొన్నారు

## కళింగలో హ్యాండ్ టూ హ్యాండ్ చేనేత ప్రదర్శన ప్రారంభించిన నటి తాక్షి చిత్గోపాకర్!



సోమాజిగూడ /మేజర్ న్యూస్: బంజారాహిల్స్ రోడ్ నెంబర్ 12 లోని కళింగ కల్చరల్ హాలులో ఏర్పాటైన హ్యాండ్ టూ హ్యాండ్ చేనేత వస్త్ర ప్రదర్శన టాలీవుడ్ వర్ధమాన నటి తాక్షి చిత్గోపాకర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె ఇక్కడి హాలులో కొలువుదీరిన చేనేత కారులు వస్త్రోత్పత్తులు తిలకిస్తూ, చేనేత కారులతో వాటి తయారీ విధానం, ప్రత్యేకత తెలుసుకుంటూ కలవడిగా తిరిగారు. భారతీయ సంస్కృతి లో పట్టు , హ్యాండ్ లూమ్ వస్త్రో ఉత్పత్తులకు ఎంతో ప్రత్యేకత ఉందని తాక్షి చిత్గోపాకర్ అన్నారు. ఈ ఉత్పత్తులకు నేటికి వన్నె తగ్గలేదన్నారు. నేటి తరం యువతలో కూడా హ్యాండ్ లూమ్ ఉత్పత్తులను ఎంతో ఆదరిస్తున్నారన్నారు. నిర్వాహకులు జయేష్ గుప్తా మాట్లాడుతూ, ఈ నెల 30 వ తేది వరకు కొనసాగుతున్న ప్రదర్శన లో దేశం లోని 14 రాష్ట్రాల నుండి చేనేత కారులు , చేతి పని బ్రాండాలు తమ సిల్క్ హ్యాండ్ లూమ్ చీరలు, డ్రెస్ మెటీరియల్ వంటి 75 వేల రకాల వస్త్రో ఉత్పత్తులను అందుబాటులో ఉంచారని వివరించారు.



ఆంధ్రప్రదేశ్ సెక్రటేరియట్లో ఐటీ మినిస్టర్ నారా లోకేష్ బాధ్యతలు తీసుకున్న తర్వాత కలిసి శుభాకాంక్షలు తెలిపి, తెలంగాణ రాష్ట్రం లో టిఎన్టియుసి ఆధ్వర్యం లో పార్టీ కార్యక్రమాలు, అభివృద్ధి చేస్తున్న విధానం తెలిపిన తెలంగాణ రాష్ట్ర టిఎన్టియుసి ఉపాధ్యక్షుడు ఏబీఆర్ మోహన్ రావు. జుబ్లీహిల్స్/ మేజర్ న్యూస్

# కుమారుడి ఇంటికి వెళ్లిన తండ్రి అదృశ్యం



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : తన విలువైన వస్తువులు తెచ్చేందుకు కుమారుడి ఇంటికి వెళ్ళిన తండ్రి అదృశ్యమైన ఘటన నారాయణగూడ పోలీస్ స్టేషన్ పరిధిలో సోమవారం జరిగింది. అడ్మిన్ ఎస్ఐ నరేష్ కుమార్ యాదవ్ తెలిపిన వివరాల ప్రకారం... బజరంగ్ ప్రసాద్ ( 75) అనబడే వ్యక్తి బర్కత్పురాలోని తన కూతురు అన్నా జైన్ వద్ద గత 20 రోజులుగా ఉంటున్నాడు. గత సోమవారం రోజున రాజేందర్నగర్ లోని అత్తాపూర్ లో ఉంటున్న కుమారుడు సురేష్ అగర్వాల్ ఇంటికి తన వస్తువులను తెచ్చుకునేందుకు వెళ్లాడు. ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్న తను వెళ్లిన రోజు నుంచి తిరిగి కూతురు ఇంటికి రాలేదు. దీంతో ఆందోళన చెందిన కుమార్తె మంగళవారం మధ్యాహ్న సమయంలో తన తండ్రిని వెతికి పెట్టాలంటూ స్టేషన్లో రాతపూర్వక కంప్లైంట్ చేసిందని తెలిపారు. ఈ ఘటనపై తాము స్పందించి బజరంగ్ ప్రసాద్ ఆచూకీ తెలుసుకునేందుకు ఇన్వెస్టిగేషన్ ని ప్రారంభించామని తెలిపారు.

### హైదరాబాద్‌లో తొలిసారిగా ఇండో-ఉజ్బెక్ ఫార్మా బిజినెస్ ఫోరం

## వాణిజ్యం, పెట్టుబడులకు సరికొత్త దారులు

### పలు ఎంఓయూలపై సంతకాలు



హైదరాబాద్, మేజర్ న్యూస్: భారత్, ఉజ్బెకిస్థాన్ దేశాల మధ్య ఫార్మా రంగంలో వాణిజ్యం, పెట్టుబడుల అవకాశాలను మరింత పెంచేందుకు ఇండో-ఉజ్బెకిస్థాన్ ఫార్మా బిజినెస్ ఫోరం హైరాబాద్ లో విజయవంతంగా జరిగింది. న్యూఢిల్లీ లోని ఉజ్బెకిస్థాన్ రాయబార కార్యాలయం, ఉజ్బెకిస్థాన్ ఫార్మాస్యూటికల్ ఇండస్ట్రీ డెవలప్మెంట్ ఏజెన్సీ,నియో ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ అండ్ టెక్నాలజీ లిమిటెడ్ సంయుక్తంగా మంగళవారం ఈ కార్యక్రమాన్ని నిర్వహించాయి. దీనికి రెండు దేశాల నుంచి ఉన్నత స్థాయి అధికారులతో పాటు పరిశ్రమ దిగ్గజాలు కూడా హాజరయ్యారు. ఈ ఫోరమ్ లో భారతదేశంలోని ఉజ్బెకిస్థాన్ రిపబ్లిక్ రాయబారి సర్దోర్ ఎం. రుస్తంబయెవ్తో సహా విశిష్ట భాగస్వాములు పాల్గొన్నారు; నియో ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ అండ్ టెక్నాలజీ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ దివ్య రాజ్, ఉజ్బెకిస్థాన్ ఫార్మాస్యూటికల్ ఇండస్ట్రీ డెవలప్మెంట్ ఏజెన్సీ డైరెక్టర్ అబ్దుల్లా అజిజోవ్, ఉజ్బెకిస్థాన్ రాయబార కార్యాలయానికి చెందిన నిపుణులు, దౌత్యవేత్తలు , హెటిరో ల్యాబ్స్, భారత్ బయోటెక్ వంటి భారత ఫార్మా కంపెనీలతో పాటు ఇతర ప్రఖ్యాత సంస్థలు కూడా ఈ కార్యక్రమంలో పాల్గొన్నాయి. ఈ సందర్భంగా ఇరు దేశాల మధ్య సహకారాన్ని పెంపొందించే దిశగా కీలక అడుగుగా పలు ఎంఓయూలపై సంతకాలు జరిగాయి. ఈ ఒప్పందాలు భారత్, ఉజ్బెక్ ఫార్మాస్యూటికల్ పరిశ్రమలకు ప్రయోజనం చేకూర్చే జాయింట్ వెంచర్లు, పరిశోధన సహకారాలు, సాంకేతికత బదిలీలకు మార్గం సుగమం చేస్తాయి. దాంతో పాటు..పెట్టుబడులకు సంబంధించిన ఒప్పందాలు కూడా జరిగాయి. ఆర్థిక సంబంధాలను బలోపేతం చేయడానికి, పరస్పర వృద్ధిని ప్రోత్సహించడానికి బలమైన నిబద్ధతకు ఇది నిదర్శనం. భారత్, ఉజ్బెకిస్థాన్ మధ్య ద్వైపాక్షిక వాణిజ్య పరిమాణం సుమారు 800 మిలియన్ డాలర్లు. భారత్ నుంచి ప్రధానంగా ఫార్మాస్యూటికల్ ఉత్పత్తులు ఎగుమతి అవుతున్నాయి. ఉజ్బెకిస్థాన్ వైపు భారతీయ ఫార్మసీ, వైద్యానికి అధిక ప్రాధాన్యం ఇస్తున్నట్లు ఫోరం నొక్కిచెప్పింది. రాజకీయ, ఆర్థిక, సాంస్కృతిక కోణాలతో కూడిన ద్వైపాక్షిక సంబంధాలను బలోపేతం చేసే కీలక రంగాలుగా వైద్యపరిశ్రమ, వైద్య విద్యను హైలైట్ చేశారు. భారతదేశంతో బలమైన ద్వైపాక్షిక సంబంధాలతో మధ్య ఆసియాలో ప్రధాన కేంద్రంగా ఉన్న ఉజ్బెకిస్థాన్ సిల్క్ రోడ్డు ద్వారా చారిత్రక సంబంధాలను పంచుకుంటుంది. ఈ రెండు దేశాల మధ్య 2వేల సంవత్సరాలకు పైగా ద్వైపాక్షిక సంబంధాలు బలంగా ఉన్నాయి. ఉజ్బెకిస్థాన్ ఎప్పటినుంచో భారతీయ ఫార్మా కంపెనీలు, విశ్వవిద్యాలయాలు,ఆసుపత్రులను స్వాగతించింది. ఈ పరిణామం టూరిజం, మెడికల్ టూరిజం,మెడికల్ ఎడ్యుకేషన్ వంటి రంగాలకు ఊతమిచ్చింది. ఇండిగో, ఉజ్బెక్ ఎయిర్వేస్ ద్వార భారతదేశం, ఉజ్బెకిస్థాన్ మధ్య రోజువారీ విమానాలు ఈ సంబంధాలను సులభతరం చేస్తున్నాయి. రెండు దేశాల్లో ఉన్న నియంత్రణలు, మార్కెట్ అందుబాటు, నాణ్యాతా ప్రమాణాల్లాంటి కీలక అంశాల ఆధారంగానే వాణిజ్యం, పెట్టుబడులు సాకారం అవుతాయి. ఈ అంశాలపై లోతైన చర్చలకు ఈ కార్యక్రమం ఒక మంచి వేదిక ను అందించింది. మందుల అభివృద్ధి, తయారీలో సహకారాన్ని మరిం త పెంచుకోవాల్సిన అవసరాన్ని ఇందులో పాల్గొన్న ప్రముఖులు ప్రధానంగా ప్రస్తావించారు. దీనివల్ల రెండు దేశాల్లో మరింత భరించగల, అందుబాటులో ఉండే వైద్య సదుపాయాలు రెండు దేశాలకు అందుబాటులోకి వస్తాయి. ఫార్మాస్యూటికల్ రంగంలో సహకారం, ఆవిష్కరణలను పెంపొందించడంలో ఫోరం ప్రాముఖ్యతను డాక్టర్ దివ్య రాజ్ నొక్కి చెప్పారు. సర్దోర్ ఎం. రుస్తంబయెవ్, అబ్దుల్లా అజిజోవ్ ఇండో-ఉజ్బెక్ ఫార్మాస్యూటికల్ సహకారం భవిష్యత్తు గురించి ఆశాభావం వ్యక్తం చేస్తూ, పాల్గొన్న వారందరి కృషిని, సహకారాన్ని ప్రశంసించారు. ఇరు దేశాల మధ్య సంబంధాల బలోపేతానికి, సహకారానికి కొత్త మార్గాలను అన్వేషించాలన్న నిబద్ధతతో ఈ సదస్సు ముగిసింది. ఈ కార్యక్రమం సానుకూల ఫలితాలు భారతదేశం, ఉజ్బెకిస్థాన్ రెండింటి పరిశ్రమలు, ఆర్థిక వ్యవస్థలకు ప్రయోజనం చేకూరుస్తాయని, వారి భాగస్వామ్యాన్ని బలోపేతం చేస్తాయని, సంపన్న భవిష్యత్తుకు మార్గం సుగమం చేస్తాయని భావిస్తున్నారు. ఈ కార్యక్రంలో ఇంకా ఉజ్బెకిస్థాన్ ఎంబసీ నుంచి రాయబారులు ఎస్.సుయరొవ్, కె.సమియెవ్, ఉజ్బెకిస్థాన్ ఫార్మాస్యూటికల్ ఇండస్ట్రీ డెవలప్మెంట్ ఏజెన్సీ డైరెక్టర్ అబ్దుల్లా అజిజొవ్, ఎస్. ఒబ్లొయెరొవ్, ఎస్.ఇషంఖనొవ్, నియో ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ అండ్ టెక్నాలజీ మేనేజింగ్ డైరెక్టర్ దివ్యారాజ్, బీవీకే రాజ్, వెలుగుబంట్ల శ్రీరోహిత్, బుఖారా ప్రాంతీయ ప్రభుత్వాధినేత ముహమ్మద్జన్ రేఖొనొవ్, జె. యుల్డొషెవ్, భారతీయ ఫార్మా కంపెనీలైన హెటెరో ల్యాబ్స్, భారత్ బయోటెక్, ఇతర ప్రధాన సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.

# అర్హులైన ప్రైవేట్ టీచర్స్‌కి ఇండ్లు కేటాయించాలని జిల్లా కలెక్టర్‌కి వినతి

## తెలంగాణ ప్రైవేట్ టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు గొట్టె నాగరాజు యాదవ్



హుజూర్‌నగర్, మేజర్‌న్యూస్ : నియోజకవర్గంలో అర్హులైన ప్రైవేట్ టీచర్లకు ఇందిరమ్మ ఇల్లు పనిగిరి రామస్వామి గుట్ట వద్ద సింగిల్ బెడ్ రూం ఇండ్లను కేటాయించాలని సూర్యాపేట కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్‌కు కలిసి వినతిపత్రం అందజేశారు. అనంతరం గొట్టె నాగరాజు యాదవ్ మాట్లాడుతూ మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డిని కలిసి ప్రైవేట్ టీచర్లలో కనీసం 60 శాతం మందికి ఉండటానికి ఇల్లు లేవని, వారికి ఇండ్లను కేటాయించాలని కోరగా మంత్రి సానుకూలంగా స్పందించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ అధ్యక్షులు మన్నెం నాగరాజు, నియోజకవర్గ వర్కింగ్ ప్రెసిడెంట్ విజయ్ కుమార్, నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి సిహెచ్ శ్రీనివాసచారి, తదితరులు పాల్గొన్నారు.

# సేంద్రీయ ఎరువులు, అంతర పంటల లాభాల పట్ల రైతులకు అవగాహన కల్పించాలి



## – కలెక్టర్ హనుమంత్ కే.జండగే

రాజపేట, మేజర్‌న్యూస్ : సేంద్రయ ఎరువులు మరియు అంతర పంటల పట్ల రైతెలకు పూర్తి అవగాహన కల్పించాలని అధికారులకు జిల్లా కలెక్టర్ హనుమంత్ కే.జండగే సూచించారు.ఈ సందర్భంగా మండల కేంద్రంలోని స్వరణ్ పాల్ సింగ్ రైతు వ్యవసాయ క్షేత్రాన్ని జిల్లా కలెక్టర్ సందర్శించి మామిడి తోటలో అంతర పంటలుగా మిరప,టమాల,అనకాయ సాగును పరిశీలించారు.ఎక్కువ ఖర్చులేకుండ సేంద్రీయ ఎరువులతో పండించిన పంటను కలెక్టర్ చూసి స్వరణ్ పాల్ సింగ్‌ను అభినందించారు.అనంతరం అంతర పంటల గూరించి అడిగి తెలుసుకున్నారు.అంతర పంటల వలన భూసారం రక్షించబడుతుందని తెల్పారు.అందుకు సంబందిత జిల్లా వ్యవసాయ అధికారులు రైతులకు అవగాహన కార్యక్రమములను ఏర్పాటు చేయాలని సూచించారు.ఈ కార్యక్రమములో జిల్లా వ్యవసాయ అధికారి అనూరధ,ఎడి పద్మావతి,ఎంఎఓ మాధవి పాల్గోన్నారు.

# ట్యాక్సీ స్టాండ్ యూనియన్ అధ్యక్షుడిగా జి.రమేష్



కోదాడ టౌన్, మేజర్ న్యూస్ : బీఎస్ఎన్ఎల్ ట్యాక్సీ స్టాండ్ యూనియన్ అధ్యక్షుడిగా జి రమేష్ గెలుపొందారు. ఎన్నికల్లో 102 ఓట్ల మెజార్టీతో రమేష్ విజయం సాధించాడు. ఆయన మాట్లాడుతూ యూనియన్ బలోపేతానికి కృషి చేస్తానని పేర్కొన్నారు.

# ప్రభుత్వ ఆస్పత్రిని పరిశీలించిన జిల్లా కలెక్టర్





## బాలుర ఉన్నత పాఠశాల, ఈద్గా పరిశీలన

కోదాడ, మేజర్‌న్యూస్ : కోదాడ ప్రభుత్వ ఆస్పత్రిని జిల్లా కలెక్టర్ తేజస్ నందాలాల్ పవార్ పరిశీలించారు. జనరల్ వార్డ్, ఎక్స్‌రే రూమ్, ప్రయోగశాలను పరిశీలించారు. రిజిస్టర్లను తనిఖీ చేశారు. రోజుకు ఎంత మందికి సేవలందిస్తున్నారో సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ప్రసూతి సేవలు పొందుతున్న వారిని వివరాలడిగి తెలుసుకున్నారు. బాలుర ఉన్నత పాఠశాల, ఈద్గాలను పరిశీలించారు. హాస్పిటల్ సూపరింటెండెంట్ దశరథ్, చైర్ పర్సన్ సామినేని ప్రమీల రమేష్, వైస్ చైర్మన్ కందుల కోటేశ్వరరావు, ఆర్డీఓ సూర్యనారాయణ, తహశీల్దార్ సాయి గౌడ్, స్టాఫ్ నర్సులు జ్యోతి, ప్రసన్న, లక్ష్మి పాల్గొన్నారు.





# సూర్యాపేట రూరల్ పోలీస్ స్టేషన్ పరిశీలించిని ఎస్సీ



## రోడ్డు భద్రతకు కృషి చేయాలి

## ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ ఐపీఎస్

సూర్యాపేట రూరల్, మేజర్‌న్యూస్ : జిల్లా ఎస్పీగా బాధ్యతలు చేపట్టిన ఎస్సీ సన్ ప్రీత్ సింగ్ పోలీస్ స్టేషన్‌ల సందర్శనలో భాగంగా మంగళవారం డిఎస్పీ రవితో కలిసి సూర్యాపేట పోలీస్ స్టేషన్, సర్కిల్ ఇన్‌స్పెక్టర్ కార్యాలయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఎస్సీ స్టేషన్, మండల పరిధి రూట్‌మ్యాప్‌లను, స్టేషన్ రికార్డ్స్ పరిశీలించారు. పోలీస్ స్టేషన్ పరిధిలో విస్తృతంగా తనిఖీలు చేయాలని ఆదేశించారు. జాతీయ రహదారి 65 ఎక్కువగా విస్తరించి ఉన్నదని, రోడ్డు భద్రత చర్యలు తీసుకొని రోడ్డు ప్రమాదాల నివారణ కోసం కృషి చేయాలని ఆదేశించారు. గ్రామలపై ఎక్కువ దృష్టి పెట్టి నేరాలు, గొడవలు జరగకుండా ప్రజల్లో అవగాహన కల్పించాలని కోరారు.

# ఇసుక అక్రమ రవాణా చేస్తే కఠిన చర్యలు

## - తహసిల్దార్ ఏం.నరేందర్

## - నంబర్ ప్లేట్ లేని వాహనాలను నడిపితే సీజ్ చేస్తాం : ఎస్సై చందా వెంకటేశ్వర్లు

## - మైనర్లకు వాహనాలు ఇస్తే కేసులు నమోదు

## - జిల్లా కలెక్టర్ ఆదేశాలతో ట్రాక్టర్ యజమానులతో సమావేశం



మునుగోడు, మేజర్‌న్యూస్ : ఇసుక అక్రమ రవాణా చేస్తే కఠిన చర్యలు తప్పవు అని తహసిల్దార్ ఏం.నరేందర్ ట్రాక్టర్ యజమానులను హెచ్చరించారు. మంగళవారం మండల కేంద్రంలోని స్థానిక గ్రామ పంచాయతీ ఆవరణలో మండల అభివృద్ధి అధికారి, ఎస్సైలతో కలిసి జిల్లా కలెక్టర్ ఆదేశానుసారం అత్యవసర సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుకను తరలిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఎవరిని ఉపేక్షింది లేదన్నారు. అభివృద్ధి సంక్షేమ పథకాలకు ఇసుక అవసరం ఉన్న యెడల తప్పనిసరిగా తహసీల్దార్ కార్యాలయంలో అనుమతి తీసుకోవాలన్నారు. భూగర్భ జలాలు అడుగంటి పోతున్న యెడల చెరువు మట్టిని తరలించకూడదు అన్నారు. ఎస్ఐ చందా వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఎవరైనా నంబర్ ప్లేట్ వాహనాలను రోడ్డు మీద నడిపితే ఖచ్చితంగా సీజ్ చేస్తామన్నారు. మైనర్లకు వాహనాలు ఇవ్వకూడదు అన్నారు. ఎవరైనా ఇచ్చినట్లయితే మైనర్లకుతో వారి తల్లిదండ్రుల మీద కేసు నమోదు చేస్తామన్నారు. కార్యక్రమంలో మండల అభివృద్ధి అధికారి కె.పూజ, ఆర్.ఐ నాగరాజు, మునుగోడు పంచాయతీ కార్యదర్శి రాజశేఖర్ రెడ్డి, ట్రాక్టర్ యజమానులను పాల్గొన్నారు.

# నిద్రిస్తున్న మహిళ మెడలోనుంచి పుస్తెలతాడు అపహరణ

నూతనకల్, మేజర్‌న్యూస్ : ఇంటి ముందు నిద్రిస్తున్న మహిళ మెడలో నుంచి పుస్తెలతాడును అపహరించిన సంఘటన సోమవారం రాత్రి మండల పరిధిలోని ఎర్ర పహాడ్ గ్రామంలో చోటు చేసుకుంది. స్థానిక ఎస్ఐ జూకురు సైదులు తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన కొండ్ర శోభ తన భర్తతో కలిసి తన ఇంటి వరండాలో నిద్రిస్తుండగా గుర్తు తెలియని వ్యక్తి పుస్తెలతాడు అపహరించినట్లు వారు తెలిపారు. శోభ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు. సంఘటన స్థలాన్ని తుంగతుర్తి సిఐ శ్రీను పరిశీలించారు.